www.truepointnews.com
ESTD 2024
PointNewsDaily
pointnewsdaily
ARN No: T/TG/2024/1040
Vol.I ISSUE 273
*Air Surcharge Extra Applicable

# పాయింట్

Published From : Vijaywada - Hyderabad - Delhi - Bengaluru
శనివారం 12, జూలై, 2025 | పేజీలు :12

## గవర్నర్‌తో సీఎం భేటీ



**విజయవాడ:**

రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ ను మర్యాదపూపర్వకంగా కలిసారు. రాష్ట్రంలోని తాజా పరిస్థితులు, పరిపాలన అంశాలను గవర్నర్‌కు సీఎం వివరించారు. త్వరలో సీఎం చంద్రబాబు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో గవర్నర్‌ను కలవడంతో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది.

## పాయింట్ ఎండీ మూర్తి నాయుడుకు బెయిల్



పాయింట్ మీడియా హౌస్ మేనేజింగ్ డైరెక్టర్ శుక్రవారం నాడు బెయిల్ పై విడుదల అయ్యారు. 11 రోజుల రిమాండ్ తర్వాత ఏలూరు ఎస్సీఎస్టీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. జూన్ 25న పోలవరం జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జీలుగుమిల్లి పీఎస్ లో కంప్లయింట్ చేయగా.. అదే రోజు మూర్తి నాయుడుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే డీఫెమేషన్ తో పాటు ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ సెక్షన్ కూడా దీనిలో పెట్టారు. బాలరాజుపై వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ పాయింట్ వరుస కథనాలను ప్రచురించింది. వాటిని పేర్కొంటూ ఎమ్మెల్యే కంప్లయింట్ చేశారు. ఈ కేసులో జూన్ 30న మూర్తి నాయుడును ఆయన ఆఫీసులో అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ ఉన్నందున 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ రిపోర్టులో మరో ఇద్దరు డైరెక్టర్లను కూడా నిందితులుగా పోలీసులు చూపించారు. ఈ నెల 2న మూర్తి నాయుడు బెయిల్ పిటిషన్ ఫైల్ చేయగా.. అదే రోజు పోలీసులు కస్టడీ పిటిషన్ వేశారు. ఈ మధ్యలో మిగతా ఇద్దరు డైరెక్టర్లు హైకోర్టుకు వెళ్లి క్వాష్ తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో అసలు పోలీసులు కేసు పెట్టకూడదని.. ఫిర్యాదిదారు కోర్టులో ప్రయివేట్ పిటిషన్ వేయాల్సిందని చెప్పింది. ఈ ఆర్డర్ కాపీని ఈ నెల 10న ఏలూరు ఎస్సీ ఎస్టీ కోర్టులో బెయిల్, కస్టడీ పిటిషన్లపై జరిగిన వాదనల సందర్భంగా మూర్తి నాయుడు తరపు అడ్వకేట్లు ప్రస్తావించారు. వాదనలు పూర్తయ్యాక.. 11వ తేదీన మూర్తి నాయుడుకు బెయిల్ మంజూరు చేస్తూ ఏలూరు ఎస్సీ ఎస్ట కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో మూర్తి నాయుడు శుక్రవారం విడుదల అయ్యారు.

# దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభే

### జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలి
### ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం



**అమరావతి:**

దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభేనని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. నాడు ఎన్టీఆర్ తాతమ్మ కల అనే సినిమా తీశారని, ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని అందులో చూపించారని వివరించారు. పిల్లలను కనే వరం భగవంతుడు మహిళలకు ఇచ్చాడని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర సచివాలయం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవంపై మొదటి అమరావతి సమ్మిట్‌కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనాభా నిర్వహణా విధానం ప్రతి కుటుంబం ముఖ్యంమీ అభిప్రాయం మార్గదర్శనం అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన సర్వేను సీఎం ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.

**ప్రత్యుత్పత్తి రేటు పెరగాలి**

ఒకప్పుడు జనాభా పెద్ద సమస్యగా ఉండేది.. 2004కు ముందు సీఎంగా ఉన్నప్పుడు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చానని చెప్పారు సీఎం చంద్రబాబు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కుమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చేస్తూ చట్టాన్ని తెచ్చానని గుర్తుచేశారు. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. దేశం అంటే రాష్ట్రాలు, ప్రాంతాలు, పట్టణాలు, సరిహద్దులు, భూభాగాలు మాత్రమే కాదు, దేశం అంటే మనుషులని చెప్పారు సీఎం.

**మన బలం మానవ వనరులు**

ఈ రోజు ప్రపంచంలో 10 నుంచి 24 ఏళ్ల వయసు ఉన్నవారు 1.8 బిలియన్లు ఉన్నారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు.. కానీ జనాభా ఉన్న దేశాలవైపే అగ్రరాజ్యాలు చూడాల్సి వస్తోందని చెప్పారు సీఎం చంద్రబాబు. జనాభా ఎప్పటికీ భారం కాదు...అదే మనకు తిరుగులేని ఆస్తి అని చెప్పారు. ఎక్కువ జనాభా ఉన్న మన దేశంలో అభివృద్ధి సాధ్యమా అనే పరిస్థతి నుంచి ఆ జనాభానే మనకు అడ్వాంటేజ్‌గా మారిందన్నారు. 140 కోట్ల జనాభా కలిగి ఉన్న మన దేశం చైనాను కూడా వెనక్కు నెట్టింది.

**పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలు**

జపాన్‌లో పిల్లలు స్కూలుకు వెళ్లే వరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతో పాటు పిల్లల చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఎక్కువమంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయంతో పాటు తక్కువ రెంట్‌తో ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియా దేశంలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు, ఐవిఎఫ్ గర్భధారణకు సాయం చేస్తున్నారు. సింగపూర్ దేశంలో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువు కోసం కొంత నగదు అందిస్తున్నారు. మ్యాచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండవ బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే రూ.12 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నారు.

**ఖర్చులు పెరుగుతున్నాయని పిల్లల్ని కనడం లేదు**


జనాభా తగ్గిపోతే వృద్ధి రేటు పడిపోతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుదలపై సమావేశంలో పోల్ నిర్వహిస్తే ఇద్దరు పిల్లలుండాలని 67.41 శాతం మంది, ఒకరే ఉండాలని 12.34 శాతం మంది, ముగ్గురు పిల్లలుండాలని 19.88 శాతం మంది అభిప్రాయపడ్డారని వివరించారు. పిల్లలను కనడానికి యువత ఆస్తకి చూపడం లేదని, చాలా మంది భార్యాభర్తలు పిల్లలను వద్దనుకునే పరిస్థితికి వచ్చారని అన్నారు. ఖర్చులు పెరుగుతాయని పిల్లల్ని కనడానికి ఇష్టపడటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయి ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి... రానురాను అవి కనుమరుగవుతున్నాయని చెప్పారు సీఎం చంద్రబాబు. గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కరికీ 5 కేజీల చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువమంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారిందని చెప్పారు. ఒక కుటుంబంలో పది మంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చేదానిపై ఆలోచిస్తున్నామని చెప్పారు. దక్షిణ భారత దేశంలో జనాభా తగ్గిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్‌లో పార్లమెంటు సీట్లు పెరుగుతాయి.. కానీ దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలకు సీట్లు తగ్గిపోతాయని కొందరు ఆందోళన చెందుతున్నారు... అని చంద్రబాబు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్ర దేవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎమ్.ప్రకాశమ్మ, ప్రొఫెసర్ సంజయ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### యువశక్తి తగ్గి... వృద్ధులు పెరుగుతున్నారు

**ఏ దేశంలోనైతే వయోజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేట్ నిలిచిపోతుంది. భవిష్యత్‌లోనూ సమస్యలు వస్తాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేట్ పడిపోతోంది. అమెరికాలో 1.62 శాతం, యూకేలో 1.54 శాతం, హంగేరిలో 1.50 శాతం, ఫ్రాన్స్‌లో 1.49 శాతం, రష్యాలో 1.47 శాతం, జర్మనీలో 1.46 శాతం, కెనడాలో 1.33 శాతం, జపాన్‌లో 1.23 శాతం, చైనాలో 1.02 శాతం, సింగపూర్‌లో 0.96 శాతం ఉంది. సంపన్న దేశాల్లో తక్కువ జననాల రేటు కన్పిస్తోంది.**

## ఏపీకి మరో నేషనల్ హైవే

### ఏకంగా 200 కిలోమీటర్లు, మూడు జిల్లాలకు మహర్దశ




**అమరావతి:**

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మరో తీపికబురు చెప్పింది. ఉత్తరాంధ్రలో కీలకమైన మరో గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ నేషనల్ హైవేకు లైన్ క్లియర్ అయ్యింది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నుంచి భీమిలి వరకు గ్రీన్‌ఫీల్డ్ కోస్టల్ హైవే నిర్మాణం కానుంది. ఇటీవల ఈ హైవే గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు. దీనిపై చర్చించిన కేంద్రమంత్రి ఓకే చెప్పారు. ఈ హైవే మూలపేట పోర్టుకు అనుసంధానంగా ఉంటుందని చెబుతున్నారు. పర్యావరణానికి అనుకూలంగా, వేగంగా వెళ్లేందుకు ఉపయోగంగా ఉంటుందంటున్నారు. విశాఖపట్నం నుంచి భీమిలి వరకు జాతీయ రహదారి ఉంది. భోగాపురం దగ్గర ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం జరుగుతోంది. అటు శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టుకు ఆరు లేన్ల రహదారి అవసరం ఉందని అధికారులు గుర్తించారు. అందుకే భోగాపురం ఎయిర్ పోర్టుకు, మూలపేట పోర్టుకు కనెక్టివిటీని పెంచే పనిలో ఉన్నారు. విశాఖపట్నం వరకు లింక్ చేయనున్నారు. దీంతో పర్యాటకం అభివృద్ధి చెందడంతో పాటుగా ఆక్వా పరిశ్రమలు కూడా వస్తాయని భావిస్తున్నారు.

## కాకినాడ జీజీహెచ్ లో కామపిశాచులు!




### ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్.. సీఎం ఆదేశాలతో నలుగురిపై వేటు!!

**కాకినాడ:**

కాకినాడ జీజీహెచ్‌లో దారుణం జరిగింది. చదువు కోసం వచ్చిన పారా మెడికల్ విద్యార్థినులపై బయోకెమిస్ట్రీ ల్యాబ్ అటెండెంట్‌గా పని చేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి అనే ఆర్ఎంసీ రెగ్యులర్ ఉద్యోగి వేధింపులకు పాల్పడ్డాడు. అతడికి మరో ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లు సహకరించారు. ఈ విషయాన్ని విద్యార్థినులు ఆర్ఎంసీ ప్రిన్సిపాల్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఆయన ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీకి ఫిర్యాదు పంపారు. ఒక హెచ్‌వోడీ, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లతో కూడిన కమిటీ ఈ నెల 9, 10వ తేదీలలో 48 మంది విద్యార్థులను విచారించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న కళ్యాణ్ చక్రవర్తితో పాటు అతడికి సహకరించిన మైక్రోబయాలజీ ల్యాబ్ టెక్నీషియన్ జిమ్మీ రాజు, బయోకెమిస్ట్రీ ల్యాబ్ టెక్నీషియన్ గోపాలకృష్ణ, పాథాలజీ ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్‌లను విచారించింది. విద్యార్థినులు ఆరోగ్య పరీక్షల్లో నిమగ్నమై ఉండగా వారికి తెలియకుండా వారి శరీర భాగాలు ఫొటోలు తీసి వారికే వాట్సాప్ చేసేవాడనీ, వాటిని మరెవరికీ షేర్ చేసి తమ బాధ బయటికి చెప్పుకునే అవకాశం లేకుండా వన్ టైం వ్యూ ద్వారా పంపేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను చెప్పినట్లు వినకపోతే, పరీక్షల్లో ఫెయిల్ చేయిస్తానని బెదిరించాడని కళ్యాణ్ చక్రవర్తిపై విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. ఈ తంతు అంతటికీ జిమ్మీ రాజు, గోపాలకృష్ణ, ప్రసాద్ సహకరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం వెలుగులోకి రావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్రంగా స్పందించారు. ఆయన ఆదేశాలతో జీజీహెచ్‌లో వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేశారు. ల్యాబ్ అటెండెంట్ కల్యాణ్ చక్రవర్తితో పాటు టెక్నీషియన్లు



## టీటీడీని గట్టిగా హెచ్చరిస్తున్నా బండి సంజయ్

### టీటీడీలో అన్యమత ఉద్యోగులను వెంటనే తొలగించాలి
### దశాబ్దాలు గడుస్తున్నా ఇంకెప్పుడు నిర్ణయం తీసుకుంటారు?
### ఓటు బ్యాంకు రాజకీయాల కోసం టీటీడీని వాడుకోవద్దంటూ హితవు

**తిరుమల:**

టీటీడీలో అన్యమతాలకు చెందిన ఉద్యోగులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ ఆనవాయతీని ఎందుకు కొనసాగిస్తున్నారని అన్నారు. అన్య మతస్తులను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఇతర మతస్తులు టీటీడీలో పని చేస్తున్నందునే

# హిందీ దేశ భాష.. ప్రతి ఒక్కరికి అవసరం

### హైదరాబాదులో రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకలు
### హాజరైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**హైదరాబాద్:**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఐటీ రంగంలో విజయం సాధించడానికి ఆంగ్లం ఎంత ముఖ్యమో, దేశంలో ఎక్కువ మంది మాట్లాడే హిందీని నేర్చుకోవడం వల్ల కూడా అంతే ప్రయోజనం ఉంటుందన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. దక్షిణ భారతీయ సినిమాలలో 31 శాతం హిందీ డబ్బింగ్ ద్వారానే ఆదాయం వస్తుందని గుర్తు చేశారు పవన్. వ్యాపారానికి హిందీ అవసరమైనప్పుడు, నేర్చుకోవడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. తన సినిమాలో "ఏ మేరా జహా" అనే హిందీ పాట పెట్టడానికి గల కారణాన్ని వివరిస్తూ, మాతృభాష తెలుగు అయినప్పటికీ, హిందీ దేశ భాష అని చెప్పడానికే అలా చేశానని తెలిపారు.

హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదని, మరింత బలపడటమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మరో భాషను అంగీకరించడం ఓటమి కాదని, కలిసి ప్రయాణించడమని ఆయన ఉద్ఘాటించారు. విద్య, వైద్యం, వ్యాపారం, ఉపాధి వంటి రంగాలలో భాషా అవధులు చెరిగిపోతున్న ఈ సమయంలో హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి మాతృభాషల పట్ల గౌరవం ఉండాలని చెబుతూనే, హిందీని పెద్దమ్మ భాషగా అభివర్ణించారు పవన్ కల్యాణ్. ఇంట్లో మాట్లాడుకోవడానికి మాతృభాష ఉండగా, దేశ సరిహద్దులు దాటితే హిందీ రాజ్య భాషగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం విడిపోవడానికి కారణాలు వెతుకుతుంటే, భారతదేశం మాత్రం ఒకే భాషతో ఏకం కావాలని చూస్తోందని, అది హిందీతో సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఒక బెంగాలీ గీతం జాతీయ గీతమైందని, ఒక పంజాబీ దేశం కోసం పోరాడారని, రాజస్థాన్‌కు చెందిన రాణప్రతాప్ శౌర్యానికి చిహ్నంగా నిలిచారని, తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ అయ్యారని, మద్రాస్ ప్రెసిడెన్సీకి చెందిన వ్యక్తి రూపొందించిన మువ్వన్నెల జెండా దేశానికి తిరంగా అయిందని ఆయన గుర్తుచేశారు. ప్రతి భాషా జీవ భాష, మాతృభాష అయినప్పటికీ, రాజ్య భాష మాత్రం హిందీయేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# గోదావరికి వరద ఉధృతి.. ప్రభుత్వం అలర్ట్



- అలర్ట్ జారీ చేసిన ఏపీఎస్‌డీఎంఏ

**అమరావతి:**

ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నదికి వరద ఉధృతి రోజురోజుకు పెరుగుతోంది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) అలర్ట్ అయింది. గోదావరి నీటిమట్టం పెరుగుతున్న దృష్ట్యా, గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలు, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ ఎండి ప్రఖర్ జైన్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి భద్రాచలం దగ్గర గోదావరి నీటిమట్టం 37.2 అడుగులకు చేరుకుందని ప్రఖర్ జైన్ తెలిపారు. అదేవిధంగా, ధవళేశ్వరం వద్ద ప్రస్తుతానికి ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 2.9 లక్షల క్యూసెక్కులుగా నమోదైందని పేర్కొన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో, దిగువ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్‌డీఎంఏ హెచ్చరించింది. వరద పరిస్థితుల దృష్ట్యా, ప్రజలు అత్యవసర సహాయం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, కొన్ని కీలక సూచనలను ఏపీఎస్‌డీఎంఏ జారీ చేసింది. బోట్లు, మోటార్ బోట్లు, స్టీమర్లతో నదిలో ప్రయాణించవద్దని స్పష్టం చేసింది. అలాగే, వరద నీటిలో ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం, స్నానాలకు వెళ్లడం వంటివి పూర్తిగా నివారించాలని హెచ్చరించింది. స్థానిక అధికారులు, విపత్తు నిర్వహణ బృందాలు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాయని, ప్రజలు వారి సూచనలను తప్పక పాటించాలని ప్రఖర్ జైన్ కోరారు.

# ఆంక్షలతో జగన్‌ను ఆపలేరు-రోజా

- జగన్‌పై కేసుపెట్టడంతో రోజా ఆగ్రహం
- మేనిఫెస్టో అమలు చేయడం చేతకావడం లేదంటూ ఫైర్

**విజయవాడ:**



ఆంక్షలు విధించి వైసీపీ అధినేత, మాజీ సీఎంను జగన్ పర్యటనలను ఎవరూ ఆపలేరని మాజీ మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో జగన్ పర్యటనతో తలెత్తిన పరిస్థితులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులపై రోజా ఘాటుగా స్పందించారు. ఏడాది అవుతున్నా మేనిఫెస్టో అమలు చేయడం చేతకాని కూటమి ప్రభుత్వానికి ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టడం మాత్రం తెలుస్తోందన్నారు. ఈఏడాదిలో ఏం చేశారో ప్రతి ఇంటికి వెళ్లి చెప్పగలరా అని రోజా నిలదీశారు. పేదలకు మంచి చేద్దామని చంద్రబాబు లేదన్నారు. ఈవీఎంలతో అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ప్రజలకు చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలని ఎద్దేవా చేశారు. మూడు కోతుల బొమ్మల్లా ముగ్గురు కూటమి నాయకులు ఉన్నారని విమర్శించారు. దృతరాష్ట్ర పాలనతో చంద్రబాబు కళ్లు మూసుకున్నారని, విద్యార్థుల జీవితాలు నాశం అయిపోతుంటే లోకేశ్ చెవు మూసుకుపోయాయని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ కు పవర్ లేదని, అందుకే చంద్రబాబు, లోకేశ్ ఎన్ని తప్పులు చేసినా నోరు మూసుకుని ఉంటున్నారని రోజా ఆరోపించారు.



# ఓ సినిమా క్లాస్ రూమ్ నే మార్చేసింది!

- ఆ రాష్ట్రంలో ఇక బ్యాక్ బెంచీలు లేవు!

అనగనగా ఓ సినిమా..ఆ సినిమా స్ఫూర్తితో కేరళ రాష్ట్రంలో క్లాస్ రూం స్టైల్ మారిపోయింది. కొల్లం జిల్లాలోని ఆర్.వి.వి సెకండరీ హయ్యర్ స్కూల్‌కు విద్యార్థులు వెళ్లి క్లాస్‌రూమ్‌లోకి అడుగు పెట్టి ఆశ్చర్యపోయారు. ఎందుకంటే అక్కడ బెంచీలు ఒకదాని వెనుక ఒకటి లేవు. బెంచీలన్నీ రౌండ్‌గా వేసున్నాయి. పాపినిశ్శేరిలోని స్కూల్, అదూర్‌లోని స్కూల్, తూర్పు మంగడ్‌లోని స్కూల్, పాలక్కాడ్‌లోని స్కూల్... ఈ స్కూళ్లన్నింటిలోనూ విద్యార్థులకు ఇదే ఆశ్చర్యం. కారణం... అక్కడ కూడా క్లాస్‌లలో బెంచీలు ఒకదాని వెనుక ఒకటి లేవు. చుట్టూ వేసి ఉన్నాయి. గత నెల రోజులుగా కేరళలోని ఒక్కోబడి ఒక్కోబడి ఈ మార్పు చేసుకుంటూ వస్తోంది.

**ఈ మార్పుకు కారణం 'శనార్థి శ్రీకుట్టన్' సినిమా**

కేరళ రాష్ట్రంలో ఉన్నట్టుండి అక్కడ తరగతి గదులలో బ్యాక్ బెంచీలన్నీ రౌండ్ బెంచీలవడానికి కారణం రిలీజైనప్పుడు ఎవరూ పట్టించుకోని ఒక సినిమా. నెల క్రితం ఓటీటీలోకి వచ్చాక అందరూ దాన్నే చూస్తున్నారు. ఆ చూసే వారిలో విద్యార్థులు, టీచర్లు, పాఠశాల కరెస్పాండెంట్‌లు, తల్లిదండ్రులు ఉన్నారు... వారందరినీ ఆ సినిమా కదిలించింది. అందుకే వారందరూ క్లాస్‌రూమ్‌లో బ్యాక్‌బెంచ్ ఉండకూడదని నిశ్చయించుకున్నారు. నిజమే. క్లాస్‌రూమ్‌లో బ్యాక్‌బెంచ్ ఎందుకు? అంటూ ఆ సినిమా స్ఫూర్తితో క్లాస్ రూమ్ స్టైల్ మార్చేశారు.

సినిమా కథ...క్లుప్తంగా చెప్పాలంటే కె.ఆర్. నారాయణన్ అప్పర్ ప్రైమరీ స్కూల్, కారెట్టు, తిరువనంతపురం. ఈ పల్లెటూరు స్కూల్లోని ఏడో తరగతి సి సెక్షన్‌లో జరిగే సినిమా కథే 'శనార్థి శ్రీకుట్టన్'. శ్రీకుట్టన్ అనే కుర్రవాడు ఇంట్లోని పరిస్థితుల వల్ల రోజూ స్కూల్‌కి లేట్‌గా వస్తుంటాడు. తను వచ్చేసరికి ముందు బెంచీలన్నీ ఫిల్ అవడం వల్ల తప్పని పరిస్థితుల్లో బ్యాక్‌బెంచ్‌లో కూచుంటుంటాడు. వాడికి ముగ్గురు ఫ్రెండ్స్. వీళ్లంతా అల్లరి గ్యాంగ్ అని క్లాస్‌లో ఫ్రంట్ బెంచ్‌లో కూచునేవారి అభిప్రాయం. నిజానికి ఏ క్లాస్ రూం అయినా లాస్ట్ బెంచ్ స్టూడెంట్స్ పై సహజంగా అందరికీ ఉండే అభిప్రాయం కూడా ఇదే. క్లాస్‌కు వచ్చే ఒక ఉపాధ్యాయుడైతే వీరి మీద పగపడతాడు. వీరు దేనికీ పనికి రారన్నది ఆ స్కూల్ టీచర్ల అభిప్రాయం. ఇక్కడే కథ మలుపు తిరుగుతుంది. శ్రీకుట్టన్ స్కూల్ ఎలక్షన్‌లో నిలబడాలనుకుంటాడు. వీడి మీద పోటీగా ఫ్రంట్ బెంచ్‌లో కూచునే అంబడి అనే కుర్రవాడు నిలబడతాడు. ఎవరు గెలుస్తారు అనేది కథ. క్లాసురూముల్లో వివక్ష ఎన్ని రూపాల్లో ఉంటుంది... వివక్షకు కారణమైన నిర్మాణం ఎలా ఉంటుంది... క్లాస్‌రూమ్‌లోనే వివక్ష పాటించిన విద్యార్థి బయటకు వెళ్లాక పాటించడని గ్యారంటీ ఏమిటీ... పైకి ఇదే కథ అనిపించినా దీనిని ముందు నుంచే మార్చాలి అని దర్శకుడు వినేష్ విశ్వనాథ్ చెప్పదలుచుకున్నాడు...చాలా బాగా చెప్పాడు.

**1996లో కేంద్రం చెప్పినా...**

క్లాస్‌రూమ్‌లో విద్యార్థుల సీటింగ్ వారిలో వివక్షకు కారణం కాకూడదని, పిల్లల తెలివితేటలు... ఆర్థిక స్థితి... ప్రవర్తనను ఆధారంగా ముందు బెంచీలకు కొందరిని, వెనుక బెంచీలకు కొందరిని పరిమితం చేయకూడదని 1996లో కేంద్ర ప్రభుత్వం ఆరు రాష్ట్రాలను మోడల్‌గా తీసుకుని మార్పులకై ప్రతిపాదించింది. అయితే ఆ మార్పులను ఎవరూ పట్టించుకోలేదు. మన దేశంలో స్కూళ్లు మొదలైనప్పటి నుంచి 'మొద్దు'లుగా భావించే పిల్లలను వెనుక కూచోబెట్టడం టీచర్లకు అలవాటైపోయింది. వెనుక కూచుని వెనుకబడితే మళ్లీ వారిదే తప్పుగా నిలబెట్టడం కూడా ఆనవాయితీనే. విద్యార్థిగా పొందే గౌరవం వెనుక బెంచీ విద్యార్థులకు చాలామందికి ఉండదు. ఈ పరిస్థితి మారాలని ఒక వెనుకబెంచీ కుర్రాడిని హీరోగా చేసి అతనిలోని తెలివితేటలను, చురుకుదనాన్ని చూపుతూ నిరూపించాడు దర్శకుడు ఈ సినిమాలో. అందుకే అది కేరళ బడుల్లో కదలిక తెచ్చింది. ఇక దేశం మొత్తం ఇలాంటి సినిమాలో ఆలోచనలు వచ్చి మార్పు తేవాల్సి ఉంటుంది. మార్పు మంచిదైతే అందరికీ మంచే కదా?

# టీటీడీని గట్టిగా హెచ్చరిస్తున్నా-బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోందని సంజయ్ అన్నారు. స్వామిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు సరికాదని అన్నారు. బొట్టు పెట్టుకుని వెళితే మసీదులు, చర్చిల్లో ఉద్యోగాలు ఇస్తారా అని ప్రశ్నించారు. కరీంనగర్ లో ఇప్పటికే భూమిపూజ చేసిన స్థలంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించాలని బండి సంజయ్ కోరారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఆకాంక్షించారు. సనాతనధర్మ పరిరక్షణ కోసం అందరూ కలసి కట్టుగా ఉండాలని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ధూపదీప నైవేద్యాలకు నోచుకోలేని పురాతన ఆలయాలను గుర్తించి, టీటీడీ నిధులను కేటాయించి వాటిని అభివృద్ధి చేయాలని కోరుతున్నానని అన్నారు. కొండగట్టు అంజన్న, ఇల్లందకుంట రామాలయం ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.




# కాకినాడ జీజీహెచ్ లో కామపిశాచులు!

మొదటిపేజీ తరువాయి

జిమ్మి రాజు, గోపాలకృష్ణ, ప్రసాద్‌లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. నలుగురిపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై నివేదికతో పాటు, తీసుకున్న చర్యలను కాకినాడ జీజీహెచ్ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియజేశారు.

**మహిళలపై వేధింపులకు పాల్పడితే ఉపేక్షించం- అనిత**

కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాల విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందు మాధవ్‌తో ఆమె ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలపై ఇలాంటి చర్యలకు దిగుతున్నవారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విద్యార్థినులకు లైంగిక వేధింపుల ఘటనలో బాధ్యులను సస్పెండ్ చేశామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టామన్నారు.



# మెగా పీటీఎం 2.0 గ్రాండ్ సక్సెస్

- రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 2.0
- సక్సెస్ చేసిన ప్రతీ ఒక్కరికి లోకేశ్ కృతజ్ఞతలు
- మంచి కార్యక్రమంతో విద్యార్థుల భవితకు బంగారు బాట

**మంగళగిరి:**

ఏపీ వ్యాప్తంగా ఈనెల 10వ తేదీన నిర్వహించిన 'మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ (పీటీఎం) 2.0' కార్యక్రమం విజయవంతం అయిందంటూ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. సమాజం స్వచ్ఛందంగా అందించిన మద్దతు విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు మంత్రి లోకేశ్. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెంచడం, విద్యార్థుల ప్రగతిని సమీక్షించడం, పాఠశాలల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మెగా పీటీఎం 2.0 ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపునకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించడం జరిగిందని మంత్రి వివరించారు. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను స్వీకరించి, వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నారా లోకేశ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నూతనోత్సాహం నింపడమే కాకుండా, వారి భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్రను మరింత క్రియాశీలం చేసిందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# ల్యాండ్ పూలింగ్‌తో రియల్ ఎస్టేట్ - షర్మిల

- అమరావతిలో షర్మిల పర్యటన
- మోదీ కాలర్ పట్టుకొని నిలదీయాలంటూ ఆరోపణ

**అమరావతి:**

రాజధాని అమరావతిపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పలు సంచలన ఆరోపణలు చేశారు. 'మలి విడత భూముల సేకరణ పేరుతో చంద్రబాబు చేసేది రియల్ ఎస్టేట్ వ్యాపారం' అని విమర్శించారు. శుక్రవారం రాజధాని ప్రాంతంలోని ఉద్దండరాయునిపాలెంలో వైఎస్ షర్మిల పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె రాష్ట్రంలో రాజధాని నిర్మాణం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై తీవ్ర విమర్శలు చేశారు. ముందు 33 వేల ఎకరాల్లో రాజధాని ఎక్కడ? అని సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. ఆలు లేదు..చూలు లేదు..కొడుకు పేరు సోమలింగం అన్నట్లు ఉంది బాబు తీరు అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు గాల్లో కాదు మీరు నేలమీద నడవాలని హితవు పలికారు. 2015లోనే మూడేళ్లలో రాజధాని కడతామని చెప్పి.. ఇప్పుడు మళ్లీ మూడేళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. అప్పుడు ఇప్పుడు ఒకటే మాట చెప్తున్నా.. రాజధానికి మలి విడత భూముల సేకరణలో పెద్ద కుట్ర ఉంది' అని వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. మోడీ కాలర్ పట్టుకొని నిలదీయండి.. రూ.లక్ష కోట్లు అయితే రూ.లక్ష కోట్లు..రూ.50 వేల కోట్లు అయితే 50 వేల కోట్లు కేంద్రం నుంచి తీసుకురావాలి' అని చంద్రబాబుకు షర్మిల సూచించారు. 2015లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన ఉద్దండరాయునిపాలెం ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురై, మట్టికొట్టుకుపోయిందని షర్మిల ఆరోపించారు. 54 వేల ఎకరాల్లో సింగపూర్, జపాన్, ఇస్తాంబుల్‌లాంటి ఆధునిక రాజధానిని నిర్మిస్తామని చెప్పినప్పటికీ, ఈ ప్రాంతంలో




అభివృద్ధి లేదని, మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని, కేవలం పిచ్చి మొక్కలు మాత్రమే ఉన్నాయని విమర్శించారు.




# 11కాదు ఈసారి ఒక్కటిస్తే కాని బుద్ధిరాదు - గొట్టిపాటి

- జగన్‌పై మంత్రి గొట్టి పాటి సెటైర్లు
- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

**ప్రకాశం జిల్లా:**

మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డిపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2019 సాధారణ ఎన్నికల్లో 151 సీట్లు ఇస్తే... ఐదేళ్ల పాటు తాడేపల్లి ప్యాలెస్ పడుకున్నారు.. గత ఎన్నికల్లో 11 సీట్లు ఇస్తే నెలకు ఒకసారి ప్రజల మధ్యకు వస్తున్నారు.. ఈసారి ఒక్క సీటు కూడా ఇవ్వకపోతే అప్పుడు ప్రజల మధ్యే ఉంటాడని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఎద్దేవా చేశారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పుల్లల చెరువు మండలం, ఐ.టి. వరంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. అనంతరం 33\11 కేవీ సబ్ స్టేషన్ కు మంత్రి భూమిపూజ చేశారు. ఐ.టి. వరంలో ఇంటింటి ప్రచారం చేసి... సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు.

ప్రకాశం జిల్లా కనిగిరి లో సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనిగిరి, చంద్రశేఖరపురం, వెలిగండ్ల మండలాల రైతుల కోసం మూడు డ్రోన్లను అందజేశారు. ఒక్కో డ్రోన్ విలువ రూ.10 లక్షలు ఉంటుందని... ఇందులో 8 లక్షలు ప్రభుత్వం సబ్సిడీగా భరిస్తుందని తెలిపారు. రైతులు వ్యవసాయంలో ఆధునికతను అందిపుచ్చుకుని లబ్ధి పొందాలని సూచించారు. లాభసాటి వ్యవసాయంతోనే రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. విద్యుత్ వినియోగం ప్రతి ఏడాది 6 నుంచి 8 శాతానికి పెరుగుతున్నా.... అందుకు తగిన విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం చేనేత, పవర్ లూమ్స్ కు ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు.

# మహిళలంటే వైసీపీ నేతలకి చులకన




- జగన్ తన స్వార్థం కోసం తల్లి, చెల్లినే అవమానించారు
- మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడిన వారికి జగన్ మద్దతు
- నల్లపురెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి
- మాజీ సీఎంపై ఎమ్మెల్యే రాజు ఫైర్

**మడకశిర :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మొదలు వైసీపీ కార్యకర్తల వరకు మహిళలంటే గౌరవం లేకుండా, మహిళలను కించపర్చడం, వారి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా మాట్లాడడం ఆనవాయితీగా మారిపోయిందని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీ ఎం.ఎస్.రాజు మండిపడ్డారు. అసెంబ్లీ వేదికగా మహిళలను అవమానపర్చినా, మీడియా డిబేట్ లో రాజధాని అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినా.. మహిళల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసినా...మాజీ కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి మహిళల గురించి అత్యంత జుగుప్సాకరంగా వ్యాఖ్యలు చేసినా జగన్మోహన్ రెడ్డి ఏనాడూ ఖండించలేదు, నోరు మెదపలేద అన్నారు ఎంఎస్ రాజు. జగన్ సొంత చెల్లెలు వైఎస్ షర్మిల హైదరాబాద్ లో తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, తన ఫోన్ సంభాషణను జగన్మోహన్ రెడ్డి విన్నారని చెప్పిననట్లు తెలిపారు ఎమ్మెల్యే. ఇంతకంటే నీచమైన సంస్కృతి మరొకటి లేదు, ఇంతకంటే దిగజారిపోయిన వ్యక్తిని ఎక్కడా చూడలేదు. వైసీపీ సోషల్ మీడియాలో షర్మిలపై అసభ్యకరమైన పదజాలంతో అవమానించేలా పోస్టులు పెడితే జగన్ కనీసం నోరుమెదపలేదంటే జగన్ వ్యక్తిత్వం ఏంటో అర్థం చేసుకోవచ్చు అన్నారు. మహిళలంటే జగన్మోహన్ రెడ్డి ఎంత చిన్నచూపో...ఈ విషయాలను బట్టి అర్థం చేసుకోవచ్చుఅన్నారు. కోవ్వూరు మాజీ శాసనసభ్యుడు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురించి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రపంచం మొత్తం చూసిందన్నారు. అత్యంత నీచమైన, జుగుప్సాకరమైన భాషలో మహిళలు తలదించుకునేలా ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడాడు. విధివశాత్తు ప్రశాంతిరెడ్డి రెండవ వివాహం చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు, నెల్లూరుజిల్లాలో అత్యంత మంచిమనస్సు ఉన్న, పేరుప్రఖ్యాతులు ఉన్న వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిగారిని వివాహం చేసుకుంది. ఇలాంటి కుటుంబానికి చెందిన ప్రశాంతిరెడ్డి గారిని అవమానించేలా, కించపరిచేలా తన పార్టీ నాయకుడు మాట్లాడితే కనీసం జగన్ స్పందించలేదంటే మహిళల పట్ల, వారి గౌరవంపట్ల ఏమాత్రం గౌరవం లేదని స్పష్టంగా అర్థమవుతుంది. మహిళలను కించపరిచేలా మాట్లాడిన వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి లేదు అన్నారు. వైసీపీని 11స్థానాలకు ప్రజలు, మహిళలు పరిమితం చేశారు. తత్వం బోధపడకపోగా, అదేవిధంగా మహిళల వ్యక్తిత్వాన్ని హననం చేసేలా మాట్లాడడం అత్యంత దుర్మార్గం. ఎవరు ఎన్ని ముందస్తు బెయిల్స్ తీసుకున్నా, అవినీతికి పాల్పడిన వారు ఎవరైనా సరే చట్టం తీసుకునే చర్యలకు తలొగ్గక తప్పదు. చట్టం తనపని తాను చేసుకుపోతుందని ఎం.ఎస్.రాజు గారు పేర్కొన్నారు.

# బుగ్గన బుర్రకథలు బంద్ చెయ్

- సిట్ దర్యాప్తులో వెలుగులోకి సంచలన విషయాలు
- ఐఐటీ ప్రొఫెషనల్స్ తో బాక్సులకు బాక్సుల డబ్బులు తరలించారన్న మంత్రి

**అనంతపురం:**

ఏపీ లిక్కర్ స్కామ్ పై రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్యం కుంభకోణానికి సంబంధించి సిట్ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. లిక్కర్ స్కామ్ లో ఐఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సుల డబ్బులు తరలించారని ఆరోపించారు. యావత్ దేశం నివ్వెరపోయేలా లిక్కర్ స్కామ్ లో వాస్తవాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఉదయ్ భాస్కర్ రెడ్డి దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టాడని... ఆయనపై కేసులు పెట్టి తీరతామని స్పష్టం చేశారు మంత్రి. వైసీపీలో అస్తిత్వం కోసం బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని... వెటకారం తగ్గించుకోవాలని, ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలని హితవు పలికారు. బంగారుపాళ్యంలో జగన్ పర్యటన సందర్భంగా ట్రాక్టర్ ల నుంచి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని మండిపడ్డారు. ట్రాక్టర్ లాక్కొచ్చి చేసిన ట్రిక్స్ డ్రోన్ కెమెరాల్లో బయట పడ్డాయని తెలిపారు. జగన్ రోడ్డు మీదకు వస్తే తలకాయలు కానీ, మామిడికాయలు కానీ పగలాల్సిందేనని సెటైర్లు వేశారు.






# చదువుకు మించిన ఆస్తి లేదు అనిత

- నా తండ్రి నాకు ఇచ్చిన ఆస్తి చదువే
- అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచన

**అనకాపల్లి:**

సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు, తప్పుడు పోస్టులు పెట్టేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సామాజిక మాధ్యమాల పట్ల పిల్లలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆడ, మగ అనే తేడా లేకుండా ఇద్దరినీ తల్లిదండ్రులు సమానంగా చూడాలని అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ఒకప్పుడు టీచర్ అని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడతానని అనిత అన్నారు. తన తండ్రి తనకు ఇచ్చిన ఆస్తి చదువు అని తెలిపారు. చదువుకు మించిన ఆస్తి లేదని చెప్పారు. కనిపించే దేవత అయిన అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు అందరూ చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని చెప్పారు. జగన్ పాలనలో గంజాయి ఏరులై పారేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చుదామని పిలుపునిచ్చారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వంపై పేర్ని నాని సెన్సేషనల్ కామెంట్స్



- మామిడి రైతులను ప్రభుత్వం నిట్టనిలువునా ముంచింది
- ప్రభుత్వం మద్దతు ధర ఉత్తిమాటే అన్న పేర్ని నాని

**విజయవాడ:**

మామిడి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఉత్తిమాటే అన్నారు మాజీ మంత్రి పేర్ని నాని. తోతాపురి మామిడి రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ. 4 మద్దతు ధర ప్రకటించింది. అయితే ఈ డబ్బులు ఇప్పటి వరకూ పడలేదని వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని ఎద్దేవా చేశారు. రైతుల కన్నీళ్లు ప్రభుత్వానికి కనిపించడంలేదని విమర్శించారు. జగన్ వెళ్లే వరకు మామిడి రైతులను పట్టించుకోలేదన్నారు. జగన్ వెళ్లడం వల్లే కిలో మామిడి రూ.6కి కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 4 రూపాయలు కాదు 4 పైసలు వేయలేదని చెప్పారు. రూ.4 సబ్సిడీ ప్రకటన పచ్చి మోసమని వైసీపీ నేత పేర్ని నాని విమర్శించారు. చిత్తూరు జిల్లాలో తోతాపురి రైతులు తీవ్ర నష్టాలతో అల్లాడిపోతున్నారు. పండిన పంటకు గిట్టుబాటు ధర రాక ఏం చేయాలో తోచక ఆయోమయ స్థితిలో పడ్డారు. దీంతో ఈ విషయం చంద్రబాబు దృష్టికి వెళ్లింది. మామిడి రైతులను ఆదుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహకంగా మామిడికి రూ. 4 ప్రభుత్వం అందిస్తుందని ప్రకటించారు. అయితే మామాడి రైతులను మాజీ సీఎం జగన్ పరామర్శించేందుకు జగన్ బంగారుపాళ్యం వెళ్లారు. కానీ అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనుమతులు లేకుండా భారీగా జనాన్ని సమీకరించారు. దీంతో భద్రత కోసం పోలీసులు శ్రమించాల్సి వచ్చింది.ఈ సమయంలో వైసీపీకి చెందిన కొందరికి, పోలీసులకు గాయాలయ్యాయి. దీంతో కూటమి నేతలు, వైసీపీ నాయకుల మధ్య మాటల యుద్ధం మరింత పెరిగింది. పరస్పరం విమర్శలు చేసుకున్నారు. తాజాగా మాజీ మంత్రి పేర్ని నాని సైతం స్పందించారు. ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీపై విమర్శలు కురిపించారు

# సీఆర్‌డీఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే



- **సమస్యలు ప్రాధాన్యతాక్రమంలో పరిష్కారం**
- **తుళ్లూరు ప్రతి శుక్రవారం గ్రీవెన్స్‌డే**

**తుళ్లూరు:**

రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సిఆర్డిఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. భూసమీకరణ పథకం, గ్రామకంఠం సమస్యలు, రిటర్న బుల్ ప్లాట్ల కేటాయింపు మరియు వార్షిక కౌలు చెల్లింపు తదితర సమస్యల గురించి పలువురు రాజధాని ప్రాంతవాసులు తమ అర్జీలను "గ్రీవెన్స్ డే"లో అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ కి అందజేశారు. అర్జీదారులు అందజేసిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ తెలియజేశారు. ఏపీ సిఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అర్జీదారులు తెలియజేసిన ఫిర్యాదులలో అధిక శాతం అక్కడికక్కడే పరిష్కారం చూపారు. తక్కినవి వెంటనే పరిష్కరించాలని కమిషనర్ గారు సంబందిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ దేను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రీవెన్స్ డేలో 28 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు.



# రైల్వే స్టేషన్ లో గాంజా గబ్బు

- **విజయవాడ రైల్వే స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు**
- **గాంజా చాక్లెట్లు స్వాధీనం**

**విజయవాడ:**

రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీస్ అధికారులు, స్థానిక సత్యనారాయణపురం పోలీసులు సంయూక్తంగా ఆకస్మిక తనిఖీ చేశారు. వివిధ ప్లాట్ ఫారం మీద శుక్రవారం ఉదయం నిర్వహించిన ఈ ఆకస్మిక తనిఖీల్లో వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో గంజా చాక్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రైల్వే డీఎస్పీ రత్నరాజు చెప్పారు. గంజాయి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైల్వే స్టేషన్ పరిధి ప్రాంతమైన సత్యనారాయణపురం స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు ఈ ఆకస్మిక తనిఖీల్లో పాల్గొన్నారు.



# ఆర్టీసీలో నియామకాలతోనే ఉచిత బస్సు సక్సెస్

- **ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి**
- **ఆర్టీసి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం**
- **ఆర్టీసి ఉద్యోగుల సమస్యలు పరిష్కారికి ఏపిజేఏసి అమరావతి పూర్తి సహకారం**

**విజయవాడ:**

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముందుండే యూనియన్ ఎంప్లాయీస్ యూనియన్ అని ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం విజయవాడ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గణంగా జరిగాయి. పి.యన్.బి.యస్ బస్టాండ్ దగ్గర కేక్ కట్ చేసి స్వీట్లు పింపిణీ చేసి బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఏపిజేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసిని విలీనం చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ చేసిన డిమాండ్ మేరకే గత ప్రభుత్వం ఆర్టీసిని విలీనం చేసిందని చెప్పారు. విలీనంతో ఆర్టీసి ఉద్యోగులకు ఉన్న రాయితీలు, ఇన్సెంటివ్ స్కీమ్సు ఓవర్ టైమ్ డ్యూటీ (ఓటి) నిలిచిపోవడం, కారుణ్యనియామాకాలు నిలిచిపోవడం జరిగాయన్నారు. విటన్నింటినీ ఏపిజేఏసి అమరావతి, ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గత ప్రభుత్వం హయాంలోనే 92 రోజులు ఉద్యము చేసి సాదించుకోవడం జరిగింది. ఇప్పుడు కూడా ప్రభుత్వం పరిధిలో పరిష్కారం కావల్సిన ఉద్యోగుల సమస్యలు ఉన్నాయని వాటిన్నింటినీ గతనెలలోనే ఇ.యు రాష్ట్రనాయకత్వం ఏపిజేఏసి అమరావతి నాయకత్వంతో కలసి ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ.ముద్దాడ రవిచంధ్రకి లేఖ ఇచ్చామని వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తామని చెప్పారని తెలిపారు. అలాగే ఆర్టీసి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ ఎటువంటీ పోరాటాలు చేసినా సరే ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటి పూర్తీ మద్దతు ఇస్తుందిని బొప్పరాజు తెలిపారు. ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామిలపై ఎన్నో ఆశలతో ఎదురూ చుస్తున్నారని చెప్పారు. అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం ఉద్యోగులకు ఆర్థిక పరమైన విషయంలో ఇంతవరకు ఏవిషయంలో కూడా దృష్టి సారించక పోవడంతో ఆర్టీసి ఉద్యోగులతోపాటు అందరూ ఆవేదనలో ఉన్నారని, జీతాలు, పెన్షలు మాత్రం ఒకటో తేదిన ఇస్తూన్నందుకు కృతఙ్ఞతలు తెలియజేస్తూన్నామని అన్నారు. ఇప్పటికే ఉద్యోగులలో ఉన్న అసంతృప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తున్నామని అప్పటీకీ ప్రభుత్వం స్పందించి బకాయిలు చెల్లింపులలోగాని,12 వ పి ఆర్సీకమీషన్ వేయడంలోగాని,ఐఆర్ ప్రకటించడం విషయంలో ఇంకా జాప్యం చేస్తే ఉద్యోగులలో అసంతృప్తి పెరిగి, ఉద్యోగుల్లో ఆందోళన పెరిగే అవకాశం ఉందని బొప్పరాజు తెలిపారు.


ఈకార్యక్రమంలో పాల్గోన్న ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసీలో ఆరేళ్లుగా వివిధ కారణాలతో పెండింగు పడి ఉన్న ఆర్టీసి ఉద్యోగులకు పదోన్నతలకు ముఖ్యమంత్రి అనుమతులు ఇవ్వాలని కోరారు. విధ్యుత్ బస్సులను ఆర్టీసి యాజమాన్యమే నిర్వహించేలా చూడాలన్నారు. ప్రవేటు ఆపరేటర్సుకు అప్పజెప్పి ఆర్టీసిని ప్రవేటు పరం చేయవద్ధని సూచించారు. ఇప్పటికే 25 శాతం అద్దెబస్సులు ఉన్నాయని తెలిపారు. అలాగే ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు స్కీమ్ సక్సస్ కావాలంటే ఈలోగానే కనీసం 10 వేలమంది సిబ్బంది నియామాకాలకు అనుమతులు ఇవ్వాలి, 3000 బస్సులు కొనుగోలు చేయాలని విఙ్ఞప్తి చేసారు. ఈకార్యక్రమంలో అధికసంఖ్యలో ఆర్టీసి ఇ.యు ఉద్యోగులు పాల్గోన్నారు.

# యజమానిని హతమార్చిన పనిమనిషి

- **యాజమానిని చంపి బంగారంతో కేర్ టేకర్ పరార్**
- **విజయవాడ ఎన్టీఆర్ నగర్‌లో ఘటన**

**ఎన్టీఆర్ కాలనీ:**

విజయవాడలో దారుణం జరిగింది. ఇంటి యజమానిని దారుణంగా హత్య చేసిన పని మనిషి ఇంట్లోని బంగారం, నగలతో పరారైంది. బొద్దులూరి వెంకట రామారావు (70) తన తల్లి సరస్వతితో కలిసి మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో ఉంటున్నారు. వృద్ధురాలైన తల్లిని చూసుకునేందుకు మూడు రోజుల క్రితం అనూష అనే పనిమనిషిని పెట్టుకున్నారు. అనూష అదే ఇంట్లో వారితో కలిసి ఉంటోంది. ఈ క్రమంలో గురువారంత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో రామారావు గదిలో లైట్లు వెలిగి ఉండటంతో అనుమానం వచ్చిన సరస్వతి వచ్చి చూడగా కుమారుడు అపస్మారక స్థితిలో మంచంపై పడి ఉండటంతో ఆందోళన చెందారు. మంచం మీద, రామారావుపై కారం చల్లి ఉండటాన్ని గమనించారు. పనిమనిషి అనూష కనిపించకపోవడం, బీరువా పగలగొట్టి ఉండటంతో పక్కింటి వారి సాయంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరించారు. శుక్రవారం ఉదయం ఆరు గంటల సమయంలో అనూషను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితురాలు తన భర్త సాయంతో రామారావు ముఖంపై దిండుపెట్టి ఊపి రాడకుండా చేసి చంపినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.



# సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో చోరీ చేధింపు



- **గన్నవరం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో చోరీ చేసిన నిందితులు అరెస్ట్**
- **నిందితులు ఎన్టీఆర్ జిల్లా విసన్నపేట కు చెందిన వారిగా గుర్తింపు**

**గన్నవరం:**

కృష్ణాజిల్లా గన్నవరం సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో దొంగతనానికి పాల్పడ్డ దొంగలను ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. సీసీ ఫుటేజ్ ఆధారంగా ఎంక్వైరీ చేసిన క్రైమ్ పోలీసులు నలుగురు నేరస్తులను అదుపులోనికి తీసుకున్నారు. పట్టుబడ్డ నేరస్తులు ఎన్టీఆర్ జిల్లా విసన్నపేట కు చెందిన వారిగా చెప్పారు పోలీసులు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈనెల 3వ తేదీన గన్నవరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో భారీ దొంగతనం చేశారు. ఏకంగా రూ.13.56 లక్షల విలువైన నాన్‌జ్యుడీషియల్ స్టాంపు పేపర్లను ఎత్తుకెళ్లిపోయారు. అధికారులు ఈ ఘటనపై ప్రజలను అప్రమత్తం చేస్తూ, చోరీకి గురైన స్టాంపు పేపర్లను ఎవరూ కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. 3వ తేధీన విధులు ముగిసిన తర్వాత సిబ్బంది కార్యాలయానికి తాళాలు వేసి వెళ్లారు. గురువారం ఉదయం కార్యాలయం తెరిచేందుకు రాగా, ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి ఉండటాన్ని గమనించారు. లోపలికి వెళ్లి చూడగా బయటి గదిలోని బీరువాను పగలగొట్టి అందులో ఉన్న స్టాంపు పేపర్ల బండిళ్లను దుండగులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. దొంగలు చాలా పక్కా ప్రణాళికతో వేలిముద్రలు దొరకకుండా గ్లోవ్స్ ధరించి, పని పూర్తియ్యాక వాటిని అక్కడే పడేసి వెళ్లారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈ కేసు ఛాలెంజ్ గా తీసుకొని నిందితులను పట్టుకున్నారు.



# కూటమి పాలనలో గ్రామాల్లో అభివృద్ధికి పెద్దపీట

- **గుడివాడలో పలు అభివృద్ధికార్యక్రమాలు ప్రారంభం**
- **పాల కేంద్రం నూతన కమిటీ ప్రమాణస్వీకారం**

గుడివాడ: సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం సారథ్యంలో రాష్ట్రంలోని గ్రామాల సమగ్ర అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చెప్పారు. గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడులో రూ.33 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని చెప్పారు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము. అనంతరం పాల కేంద్రం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని నూతన అధ్యక్షుడు పుల్లేటి రాజా ప్రసాద్ మరియు కమిటీ సభ్యులను అభినందించారు. గత ఐదేళ్లుగా గ్రామాలు అభివృద్ధికి మంజూరైన నిధులను కూడా అరాచక ప్రభుత్వం పక్కదారి పట్టించిదని, స్థానిక సంస్థలకు విలువలేకుండ చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించడంతో పాటుగా, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కృష్ణా జిల్లాలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కోనకళ్ల నారాయణ అన్నారు. కృష్ణాజిల్లాలోని నాయకత్వం అంత ఏకతాటిపైకి వచ్చి, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో అనేక సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రనిధులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన



- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి దుర్గేష్
- వైద్య శిబిరం నిర్వాహకులకు మంత్రి అభినందనలు

**నిడదవోలు;**

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు వైద్యం అందించడం సంతోషంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి, నిడదవోలు శాసనసభ్యులు కందుల దుర్గేష్ చెప్పారు. శుక్రవారం నిడదవోలు పట్టణంలోని చర్చిపేటలో మంత్రి దుర్గేష్ పర్యటించారు. బీసీ కమ్యూనిటీ హాల్ నందు హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్, హోప్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మెడికల్ క్యాంపును ప్రారంభించారు. గ్రామీణ, పట్టణ పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా 200 మెగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థకు అభినందనలు తెలిపారు మంత్రి దుర్గేష్. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నో వైద్య సదుపాయాలు అందిస్తున్నప్పటికీ ప్రైవేట్ సంస్థల నుండి ఈ తరహా ప్రోత్సాహం ఉంటే ప్రజలకు మరిన్ని సేవలు అందిచ్చవచ్చన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు. ప్రధానంగా మెడికల్ క్యాంపులో ఈసీజీ పరీక్షలు, రక్త, మూత్ర, షుగర్,బీపీ తదితర ల్యాబ్ టెస్టులు, గుండె సంబంధిత వ్యాధులు, డెంటల్, ఆప్తమాలజీ, సీజనల్ వ్యాధులకు సంబంధించిన తదితర పరీక్షలు చేసి మందులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ వైద్య శిబిరము నందు సుమారు 280 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రౌడీషీటర్ అనుమానాస్పద మృతి

- రౌడీ షీటర్ భరత్‌పై 13 కేసులు
- పాక్సో కేసులో బెయిల్‌పై బయటకు వచ్చి.. వాయిదాలకు డుమ్మా

**తెనాలి;**



గుంటూరు జిల్లా తెనాలిలో భరత్ అనే రౌడీషీటర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఐతానగర్‌కు చెందిన మాతంగి భరత్‌పై వివిధ నేరాలకు సంబంధించి 13 కేసులున్నాయి. గతేడాది నవంబర్‌లో పోక్సో కేసులో అరెస్టయి జైలుకు వెళ్లాడు. బెయిల్‌పై విడుదలైన తర్వాత కోర్టు వాయిదాలకు హాజరు కావడం లేదు. దీంతో కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. రెండ్రోజుల క్రితం భరత్ కోసం పోలీసులు వెళ్లగా.. వారిని చూసి తప్పించుకుని పారిపోయే క్రమంలో చెరువులో దూకాడు. పోలీసులతో పాటు కుటుంబ సభ్యులు కూడా భరత్ పారిపోయి ఉంటాడని భావించారు. అనూహ్యంగా శుక్రవారం ఉదయం భరత్ మృతదేహం చెరువులో కనిపించింది. రౌడీ షీటర్‌ను పోలీసులే హత్య చేశారని అతని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.



# పేదలకు అండగా.. మంత్రి నాదెండ్ల

- తెనాలిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మంత్రి
- బాధితులకు గడిచిన ఏడాదిలో రూ.2.90 కోట్లు సాయం

**తెనాలి:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందన్నారు ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్. అనారోగ్య బాధితులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని చెప్పారు. తెనాలిలోని తన క్యాంప్ కార్యాలయంలో, నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 50,35,290 లక్షల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 50 మంది అనారోగ్య బాధితులు లబ్ధి పొందారు. గడిచిన ఏడాడికాలంలో తెనాలి నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ2.90 కోట్లు అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసాయం అందించడంతో పాటు, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం నిరుపేద అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తుందని అభయమిచ్చారు.

# వైసీపీది నీచ సంస్కృతి కేతంరెడ్డి




- నల్లపురెడ్డిని ముందుపెట్టి అనిల్ కుమార్ రాజకీయ పబ్బం
- ఎంపీ వేమిరెడ్డికి ఉంది అభిమానులు కాదు... భక్తులు

**నెల్లూరు:**

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సభ్య సమాజం తలదించుకునేలా అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మండిపడ్డారు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్‌రెడ్డి. వైసీపీ నీచ సంస్కృతికి నిదర్శనమని మండిపడ్డారు. టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశాంతిరెడ్డిపై నీచపు మాటలు మాట్లాడిన, దాన్ని వెనకుండి ప్రోత్సహించిన అనిల్ కుమార్ యాదవ్‌లను మహిళా లోకం చీదరిచుకుంటోందని దుయ్యబట్టారు. విపిఆర్ పేరు చెబితేనే వారికి ప్యాంటు తడిచిపోతోందని ధ్వజమెత్తారు. అనిల్ కుమార్ యాదవ్ ఒక టపాస్ బాలు లాంటి వ్యక్తి అని ఆరోపించారు. బూతుల రాజకీయానికి కేరాఫ్ అడ్రస్ ప్రసన్న కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ అని విమర్శించారు. గతంలో ఎంపీ వేమిరెడ్డి దంపతుల కాళ్లు పట్టుకొని డబ్బులు దండుకున్న చరిత్ర మర్చిపోవద్దని హెచ్చరించారు. జైలుకు వెళుతున్న నాయకులకు పిలిచి మరి జగన్మోహన్ రెడ్డి టికెట్లు ఇస్తున్నాడని, అందుకే అనిల్ కుమార్, ప్రసన్న జైలుకు వెళ్లడానికి సిద్ధమవుతున్నారన్నారు.



# ఓఎన్జీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ

- కంబాల చెరువు నుండి పుష్కర ఘాట్ వరకు వాకథాన్
- భారీ ఎత్తున పాల్గొన్న యువత

**రాజమండ్రి:**

నగరంలో పరిశుభ్రతను ప్రోత్సహించడానికి స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక కంబాల చెరువు నుండి పుష్కర ఘాట్ వరకు నిర్వహించిన వాకథాన్‌లో ఓఎన్జిసి ఉద్యోగులు, ఏపీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు, ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు ఓఎన్జీసీ రాజమండ్రి అసెట్ మేనేజర్, ఈడీ శాంతనూ దాస్. జూలై ఒకటి నుంచి భారత ప్రభుత్వం 15 రోజుల పాటు స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహిస్తుందనీ, భారత ప్రభుత్వ ఆదేశాలతో ఓఎన్జీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శాంతనూ దాస్ తెలిపారు. పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సాధించడంలో సమాజం యొక్క సమిష్టి బాధ్యత బలోపేతం చేస్తుందని అన్నారు.

### AI విప్లవానికి గ్రాఫిటీ సహకారం..

# భారత్‌కు పిలుపు..!

**టీపీఎన్ ప్రతినిధి** : అమెరికాలో ఒక లెక్చర్ సందర్శన సందర్భంగా, హ్యూస్టన్ విశ్వవిద్యాలయంలో నా స్నేహితుడు మరియు సహోద్యోగి సియమియన్ ఫజ్‌టలోవిచ్‌తో ఒకరితో ఒకరు ఆసక్తికరమైన ట్యుటోరియల్ జరిగింది. సియమియన్ నన్ను తాను అభివృద్ధి చేసిన గ్రాఫిటీ అనే అద్భుతమైన సాఫ్ట్‌వేర్‌ను పరిచయం చేశాడు. ఈ ప్రోగ్రామ్ గ్రాఫ్ సిద్ధాంతంలో—నోడ్స్ మరియు ఎడ్జెస్ యొక్క నెట్‌వర్క్‌లను అధ్యయనం చేసే గణిత శాఖలో—కొత్త మరియు సాధారణం కాని ఊహాగానాలను ఉత్పత్తి చేయగల సామర్థ్యం కలిగి ఉంది. నాకు, గ్రాఫిటీ 1980లు మరియు 1990లలో గణితం మరియు కంప్యూటర్ సైన్స్ రంగాలలో కృత్రిమ మేధస్సు (AI) యొక్క తొలి రూపాలలో ఒకటిగా కనిపించింది.

**గ్రాఫిటీ యొక్క AI సామర్థ్యాలు**

గ్రాఫిటీ యొక్క స్వయంచాలక రీజనింగ్ మరియు సృజనాత్మక సమస్యా పరిష్కార సామర్థ్యాలు AI యొక్క పలు లక్షణాలను ప్రదర్శించాయి. 1992 నాటికి, సియమియన్ గ్రాఫిటీని రసాయన శాస్త్రానికి కూడా విస్తరించాడు, ఇది అంతర్జాతీయ గుర్తింపు పొందింది. న్యూయార్క్ టైమ్స్ ఈ సాఫ్ట్‌వేర్ ప్రభావాన్ని హైలైట్ చేస్తూ ఒక కథనాన్ని ప్రచురించింది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ గ్రాఫ్ సిద్ధాంతకారులు గ్రాఫిటీ ద్వారా ఉత్పత్తి చేయబడిన ఊహాగానాల రుజువులను ప్రచురించడం ప్రారంభించారు. ప్రసిద్ధ గణిత శాస్త్రజ్ఞుడు పాల్ ఎర్డోస్ కూడా ఈ ఊహాగానాలపై పనిచేశాడు, ఈ సాఫ్ట్‌వేర్ యొక్క ప్రాముఖ్యతను రేఖాంకితం చేశాడు.

AI విప్లవానికి గ్రాఫిటీ యొక్క సహకారం

ఈ రోజు మనం చూస్తున్న AI విప్లవం, గ్రాఫిటీ వంటి తొలి వేదికలకు చాలా రుణపడి ఉంది, ఇవి డేటా సైన్స్, న్యూరల్ నెట్‌వర్క్‌లు, మరియు మెషిన్ లెర్నింగ్‌లలో తర్వాతి అభివృద్ధులకు బీజాలు నాటాయి. భారతదేశం ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో వాగ్దానాన్ని చూపించినప్పటికీ, ప్రేరణ లేని పాఠ్యప్రణాళికలు మరియు బౌద్ధిక ధైర్యం లేకపోవడం వల్ల AI విస్ఫోరణంలో పెద్దగా వెనుకబడిపోయింది. దశాబ్దాలుగా ఈ నిర్లక్ష్యం భారతదేశానికి భారీ ధరను చెల్లించవచ్చు.

**AI యొక్క ప్రస్తుత పురోగతి**


ప్రస్తుత AI విస్ఫోరణం ఒకవైపు ఉత్తేజకరంగా, మరోవైపు భయానకంగా ఉంది. మే మధ్యలో, యూకే మరియు యూఎస్ నుండి నిపుణులతో సహా సుమారు 30 ప్రముఖ గణిత శాస్త్రజ్ఞులు కాలిఫోర్నియాలోని బర్కిలీలో రహస్యంగా సమావేశమై, అత్యాధునిక రీజనింగ్ చాట్‌బాట్‌ను పరీక్షించారు. వర్జీనియా విశ్వవిద్యాలయం నుండి కెన్ ఒనో నాయకత్వంలో, ఈ గణిత శాస్త్రజ్ఞులు రెండు రోజుల పాటు AIకి ప్రొఫెసర్‌స్థాయి సవాలు సమస్యలను ఉంచారు. ఆశ్చర్యకరంగా, చాట్‌బాట్ ప్రతి సమస్యను పరిష్కరించింది, ఒక కష్టమైన PhDస్థాయి ప్రశ్నను కేవలం పది నిమిషాల్లో పరిష్కరించింది—ఇది అత్యంత ప్రతిభావంతమైన మానవ మేధావులను కూడా ఆకట్టుకునే సామర్థ్యం.

**AI యొక్క సవాళ్లు**

OpenAI యొక్క o4మినీ మోడల్‌పై ఆధారపడిన ఈ AI, అనేక మానవ నిపుణులను అధిగమించే అధునాతన రీజనింగ్ సామర్థ్యాన్ని ప్రదర్శించింది. అయితే, ఒక ప్రమాదం ఉంది: దాని ఆత్మవిశ్వాసం మరియు అధికారిక స్పందనలు కొందరిని భయపెట్టవచ్చు, దాని పరిష్కారాలను పరిశీలన లేకుండా అంగీకరించేలా చేయవచ్చు. ఒనో హాస్యంగా చెప్పినట్లు, చాట్‌బాట్ "భయపెట్టడం ద్వారా రుజువు" చేయడంలో నైపుణ్యం సాధించింది.

భారత్‌కు ఒక పిలుపు

గణిత శాస్త్రజ్ఞులకు మరియు సమాజానికి, ఈ క్షణం ఉత్తేజకరమైనది మరియు అస్థిరమైనది. ఒకప్పుడు అభివృద్ధి చేయడానికి మరియు సాధన చేయడానికి దశాబ్దాలు పట్టిన సాధనాలు ఇప్పుడు క్షణాల్లో సంక్లిష్ట సమస్యలను పరిష్కరిస్తున్నాయి. తన గొప్ప బౌద్ధిక సంప్రదాయంతో, భారతదేశం ఈ సవాలును స్వీకరించాలి మరియు AIని కేవలం సాధనంగా కాక, ఆవిష్కరణలో భాగస్వామిగా స్వీకరించాలి, లేకపోతే ఈ రూపాంతర యుగంలో మరింత వెనుకబడిపోయే ప్రమాదం ఉంది.





# సవాళ్లకు దీటుగా యంగ్ టీమిండియా..!

**టీపీఎన్ ప్రతినిధి | బర్మింగ్‌హామ్**

ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ సాధించిన ఉత్తేజకర విజయం తర్వాత ఒక చర్చ రగిలింది: కొత్త టీమ్ ఇండియా చివరకు తన శిఖరాన్ని చేరుకుంటోందా? ఈ యువ జట్టు చుట్టూ ఉన్న కథనం తీవ్రంగా మారింది—లీడ్స్‌లో ఓటమి తర్వాత తీవ్ర విమర్శలు, ఆపై బర్మింగ్‌హామ్‌లో చారిత్రక విజయం తర్వాత ఉత్సాహపూరిత ప్రశంసలు. అయితే, తీవ్ర భావోద్వేగాలలో కొట్టుకుపోకుండా, వాస్తవాలను జాగ్రత్తగా పరిశీలించే సమయం ఇది.

**లీడ్స్ ఓటమి మరియు ఎడ్జ్‌బాస్టన్ పునరాగమనం**

లీడ్స్ టెస్ట్ ఓటమి శుభమన్ గిల్ మరియు జట్టుపై అభిమానులు మరియు విమర్శకులలో నిరాశను కలిగించింది. అయితే, క్రికెట్ అనేది గెలుపోటములతో నిండిన క్రీడ. ముఖ్యంగా, రెండవ టెస్ట్‌లో భారత్ యొక్క ప్రతిస్పందన స్థిరత్వం, నేర్చుకోవడం, మరియు అనుసరణను చూపించింది. సాపేక్షంగా కొత్త కెప్టెన్ నాయకత్వంలోని ఈ యువ జట్టు గొప్ప సామర్థ్యాన్ని కలిగి ఉంది. రవీంద్ర జడేజా తప్ప, ప్రస్తుత లైనప్‌లోని ప్రతి ఆటగాడు 34 ఏళ్ల కంటే తక్కువ వయస్సు కలిగినవాడు, ఇది రాబోయే సంవత్సరాల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించే జట్టును సూచిస్తుంది.ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్ గెలవడం: ఒక సవాలు

ఉపఖండ జట్లకు ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్ గెలవడం అత్యంత కష్టమైన సవాలు. భారత్ చివరిసారిగా 2007లో రాహుల్ ద్రవిడ్ నాయకత్వంలో ఇంగ్లండ్‌లో సిరీస్ గెలిచింది. ఎంఎస్ ధోని మరియు విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు కూడా అక్కడ సిరీస్ విజయాన్ని సాధించలేకపోయారు. ఈ సందర్భంలో, రెండవ టెస్ట్ విజయం మరింత ఆకట్టుకుంది—భారత్ అరుదైన అవే విజయాన్ని సాధించడమే కాక, ఇంగ్లండ్‌ను 336 పరుగుల తేడాతో ఘోరంగా ఓడించింది, ఇది రన్స్ పరంగా వారి అతిపెద్ద అవే విజయం. రికార్డు సృష్టించిన బ్యాటింగ్ మరియు బౌలింగ్ ఈ మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా 1014 పరుగులు సాధించింది, ఇది ఒక టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు 1000 రన్స్ మార్కును దాటిన మొదటి సందర్భం. శుభమన్ గిల్ చరిత్ర సృష్టించాడు, ఒకే మ్యాచ్‌లో డబుల్ సెంచరీ మరియు సెంచరీ సాధించిన తొలి టెస్ట్ ఆటగాడిగా నిలిచాడు. రిషభ్ పంత్ మరియు రవీంద్ర జడేజా కూడా కీలక సమయాల్లో ఫామ్‌లోకి వచ్చారు.

ఇంగ్లండ్ బౌలింగ్ దాడి, జోఫ్రా ఆర్చర్, ఒల్లీ స్టోన్, మరియు మార్క్ వుడ్ వంటి కీలక బౌలర్లు లేకపోవడంతో సతమతమైంది. భారత బౌలర్లు, స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేనప్పటికీ, అద్భుతంగా రాణించారు. ఆకాశ్ దీప్ మరియు మహ్మద్ సిరాజ్ ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను ధ్వంసం చేశారు. ఆకాశ్ దీప్ రెండు ఇన్నింగ్స్‌లలో 10 వికెట్లు తీసి, ఇంగ్లండ్‌లో భారత బౌలర్‌కు ఉత్తమ బౌలింగ్ గణాంకాలను నమోదు చేశాడు. ఫ్లాట్ పిచ్‌పై వారి క్రమశిక్షణతో కూడిన, అవిశ్రాంత బౌలింగ్ ఒక మాస్టర్‌క్లాస్‌గా నిలిచింది. రాబోయే సవాళ్లుఇంగ్లండ్ దెబ్బతిన్నప్పటికీ, వారు తిరిగి బలంగా వస్తారని భావిస్తున్నారు. మూడవ టెస్ట్‌కు ఆర్చర్ తిరిగి రావచ్చు మరియు ఇతర బౌలర్లు ఫిట్‌నెస్ సాధించవచ్చు, ఇది ఆతిథ్య జట్టుకు బలాన్ని ఇస్తుంది. ఫ్లాట్ పిచ్‌లు మరియు కీలక ఆటగాళ్ల అనుపస్థితి ఇంగ్లండ్ యొక్క లోతును పరీక్షించాయి. అయినప్పటికీ, మూడు టెస్ట్‌లు మిగిలి ఉండటంతో, సిరీస్ ఫలితం ఇంకా నిర్ణయం కాలేదు. భారత్‌కు ఆత్మవిశ్వాసం ఉవ్వెత్తున ఉంది, చారిత్రక విజయం మరియు పూర్తిగా ఫిట్‌గా ఉన్న బుమ్రా తిరిగి వస్తే సిరీస్‌ను మరింత అనుకూలంగా మార్చవచ్చు.

**యువ జట్టు యొక్క బలం**

ఈ యువ భారత జట్టు ధైర్యం, ప్రతిభ, మరియు ఓటముల నుండి నేర్చుకునే సామర్థ్యాన్ని చూపించింది. ఎడ్జ్‌బాస్టన్ విజయం కేవలం స్కోర్‌బోర్డ్‌పై విజయం మాత్రమే కాదు; ఇది ఒక మానసిక బ్రేక్‌త్రూ, ఇంగ్లండ్ యొక్క దీర్ఘకాల ఆధిపత్యాన్ని భేదించింది. ఈ ఫామ్‌ను కొనసాగించి సిరీస్ విజయాన్ని సాధించగలరా అనేది చూడాల్సి ఉంది. కానీ ఒక విషయం స్పష్టం—ఈ టీమ్ ఇండియా తన లయను కనుగొంటోంది, ప్రపంచంలోని ఉత్తమ జట్లను వారి సొంత మైదానంలో సవాలు చేయడానికి సిద్ధంగా ఉంది.

# మెగా PTM 2.0 సరికొత్త అధ్యాయానికి నాంది..!

ఈ రోజు ప్రపంచంలో, వ్యక్తులు తమ "జీవన ప్రయాణాన్ని రూపొందించుకోవాలి" అనే ఆలోచనను ప్రోత్సహిస్తున్నారు, మరియు ఈ విజయానికి సూక్ష్మమైన ప్రణాళిక కీలకం. గత కొన్ని దశాబ్దాలుగా, "విద్యార్థి జీవితాన్ని రూపొందించడం" అనే భావన గణనీయమైన ఆదరణ పొందింది. అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు, వ్యక్తిగతీకరించిన మార్గమే పిల్లల వ్యక్తిగత వృద్ధికి ఏకైక మార్గమని ఒప్పించే ప్రయత్నంలో ఉన్నాయి.

అయితే, వాస్తవం భిన్నంగా ఉంది. మధ్య మరియు తక్కువ ఆదాయ కుటుంబాల తల్లిదండ్రులు ఈ కథనానికి ఆకర్షితులై, దురదృష్టవశాత్తూ, ఇది ప్రభుత్వ విద్యా వ్యవస్థను నాశనం చేసింది. అయినప్పటికీ, ఉచిత ఆరోగ్యం మరియు విద్య అనేవి మంచి పాలన యొక్క ప్రాథమిక నిబద్ధతలుగా మిగిలాయి.

బాహ్య దృక్కోణం నుండి చూస్తే, ఆంధ్రప్రదేశ్‌లో గణనీయమైన సంఖ్యలో యువత ప్రతిష్టాత్మక IITలు మరియు ఇతర జాతీయ సంస్థలలో స్థానం సంపాదించారు. అయినప్పటికీ, ఈ సంస్థలను చేరాలని కలలు కనే విద్యార్థులలో వాస్తవంగా లక్ష్యాన్ని సాధించే వారి శాతం 3% కంటే తక్కువగా ఉంది, ఎందుకంటే చాలా మంది కోచింగ్ సంస్థల్లో చేరుతారు. ఇది తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని మరియు యువతకు నిరాశను తెచ్చిపెడుతుంది, ఫలితంగా వారు రాష్ట్రంలోని ప్రైవేట్ వృత్తిపరమైన సంస్థల వైపు మొగ్గు చూపుతారు. ఈ మార్గాన్ని ఎంచుకున్న వారు తరచుగా తక్కువ జీతం గల ఉద్యోగాలతో జీవనం సాగించడానికి అవిశ్రాంత పోరాటం చేయాల్సి వస్తుంది.

**మెగా PTM 2.0: ప్రభుత్వ విద్యను పునరుజ్జీవనం చేయడం**

ఈ రోజు జరుగుతున్న మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ (PTM) ప్రభుత్వ విద్యను పునరుజ్జీవనం చేయడానికి మరియు ప్రజల విశ్వాసాన్ని పునర్నిర్మించడానికి ఒక ఉద్దేశపూర్వక మరియు కీలకమైన చర్య. రెండు మెగా PTMలు మరియు రెండు త్రైమాసిక పేరెంట్‌టీచర్ సమావేశాల షెడ్యూల్, రాష్ట్ర భవిష్యత్ కార్యక్రమాలకు సంతోషకరమైన, విజయవంతమైన, మరియు సామర్థ్యవంతమైన మానవశక్తిని తీర్చిదిద్దేందుకు ఒక బాగా రూపొందిన వ్యూహాన్ని సూచిస్తుంది. ఇటువంటి చురుకైన చర్యలు లేకపోతే, మహారాష్ట్ర మరియు కర్ణాటక వంటి రాష్ట్రాలు ఎదుర్కొన్న సవాళ్లను ఆంధ్రప్రదేశ్ కూడా ఎదుర్కోవచ్చు, ఇక్కడ ఆర్థిక వృద్ధి మరియు సంపద దిగుమతి చేసుకున్న నైపుణ్య కార్మికులపై మరియు స్థానికుల నుండి తిరుగుబాట్లపై ఆధారపడుతున్నాయి.

**తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సహకారం**

ఈ ప్రయత్నంలో, సమాచారం కలిగిన తల్లిదండ్రి ప్రధాన పాత్ర పోషిస్తారు, మరియు తల్లిదండ్రులుఉపాధ్యాయుల సంయుక్త ప్రయత్నం పిల్లల భవిష్యత్తును వారి సహజ బలాలను ఉపయోగించుకుని, బలహీనతలను సవరించే విధంగా రూపొందించడంలో కీలకం. ఈ సహకారం సాంప్రదాయ విద్యను అధిగమిస్తూ, వ్యక్తిగత అభివృద్ధి ప్రయాణాన్ని ప్రోత్సహిస్తుంది, ఇది అభివృద్ధి చెందిన దేశానికి అవసరమైన మానవ వనరులను నిర్మించడానికి ఆధారం.

ప్రభుత్వ విద్యలో పునరుజ్జీవనం

మన ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క విఘాతకర శక్తి మరియు జనరేషన్ Z యొక్క సూక్ష్మ ప్రాధాన్యతలతో గుర్తించబడిన గ్లోబల్ యుగంలో ఎప్పుడో ఆలస్యమైన పునరుజ్జీవనాన్ని గుర్తించింది. ప్రతి విద్యార్థి యొక్క పురోగతిని సంపూర్ణంగా సమీక్షించడం ద్వారా, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సహకరించి విద్యార్థి యొక్క అభ్యాస శైలి, బలాలు, మరియు బలహీనతలను సమగ్రంగా అర్థం చేసుకోవచ్చు. ఈ సహకార దృష్టి విజయాన్ని నిర్ధారిస్తుంది మరియు సరైన కెరీర్ ఎంపికలను సమాచారం చేస్తుంది, ఇంటిలో మరియు పాఠశాలలో వ్యక్తిగతీకరించిన మద్దతును అందిస్తుంది. ఈ సమన్వయం విద్యా పనితీరును మెరుగుపరుస్తుంది, ఉన్నత గ్రేడ్‌లను సాధిస్తుంది, మరియు జీవితకాల అభ్యాస ప్రేమను నాటుతుంది.

**హోలిస్టిక్ ప్రోగ్రెసివ్ కార్డ్**

ఈ రోజు సమావేశం యొక్క ప్రధాన లక్షణాలలో ఒకటి, రాష్ట్ర విద్యా శాఖ రూపొందించిన విద్యార్థి యొక్క హోలిస్టిక్ ప్రోగ్రెసివ్ కార్డ్ సమీక్ష. ఇది కేవలం విద్యా సమీక్షతో పాటు, విద్యార్థి యొక్క అకడమిక్ కాని, పాఠ్యేతర, మానసిక, మరియు శారీరక ఆరోగ్యాలను సమగ్రంగా అందిస్తుంది, ఇది విద్యార్థిని నిర్వచించడానికి మరియు భవిష్యత్తును రూపొందించడానికి ఒక ముఖ్యమైన మైలురాయి.

మానసిక శ్రేయస్సు మరియు కెరీర్ ఎంపికలు

ఈ సంవత్సరం, సమగ్ర శిక్షా ఆంధ్రప్రదేశ్ యొక్క చురుకైన విద్యా నిర్వహణ బృందం కింద నియమించబడిన ఇన్‌హౌస్ శిక్షణ పొందిన మనస్తత్వవేత్తలు మరియు కెరీర్ నిపుణుల ద్వారా రాష్ట్రం మానసిక శ్రేయస్సు మరియు సమాచార కెరీర్ ఎంపికలను ప్రాధాన్యత ఇస్తోంది. ఈ రోజుల్లో చిన్న, న్యూక్లియర్ కుటుంబాలలో, ఇంటి మరియు పాఠశాల మధ్య స్థిరమైన సందేశాలు మరియు వ్యూహాలు చాలా ముఖ్యం. ఇవి పిల్లలకు సానుభూతి, స్థిరత్వం, ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక విలువలు, మరియు సమర్థవంతమైన సంభాషణ వంటి కీలకమైన సామాజికమానసిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి. ఈ సమన్వయ విధానం కుటుంబాలు మరియు పాఠశాలలకు సమాచార నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని ఇస్తుంది, పిల్లలు సవాళ్లను ఎదుర్కోవడానికి, ఆరోగ్యకరమైన సంబంధాలను ఏర్పరచడానికి, మరియు వైవిధ్యమైన సామాజిక సెట్టింగులలో వృద్ధి చెందడానికి సన్నద్ధం చేస్తుంది.


పేరెంట్‌టీచర్ సమావేశాల లక్ష్యాలు

పేరెంట్‌టీచర్ సమావేశాల యొక్క ప్రధాన ఫలితాలను స్థిరత్వం, వనరుల విస్తరణ, మరియు సానుకూల పాఠశాల సంస్కృతిగా నిర్వచించవచ్చు.

LEAP: విద్యా శ్రేష్ఠతను నడిపించే సాధనం

ఈ అన్ని ప్రయత్నాలు LEAP (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) అనే బలమైన అప్లికేషన్ ద్వారా ఖచ్చితంగా పర్యవేక్షించబడుతున్నాయి, ఇది పాఠశాల నిర్వహణ మరియు ప్రణాళిక కోసం రూపొందించబడింది. అన్ని పురోగామి దేశాలు నాణ్యమైన డేటాపై ఆధారపడినట్లే, LEAP ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యా శ్రేష్ఠతను నడిపించి, బలమైన మరియు ఆర్థికంగా స్థిరమైన భవిష్యత్తును నిర్ధారిస్తుంది. గుర్తుంచుకోండి, విద్య అందరికీ, మరియు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ఈ హక్కులను నిర్ధారిస్తుంది.

**గమనిక: ఈ కథనం రచయిత యొక్క దృక్కోణం మాత్రమే.**



**రామ్ కమల్,**
**సోషల్ ఇంజినీర్, సమగ్ర విద్య సలహాదారు,ఏపీ**



# ముంబై డీఎన్ఏ హిందువులదే..!

- **గుండ్రని టోపీలు, గడ్డాలు ఉన్నవారు నాకు ఓటు వేయలేదు**

**టీపీఎన్, ముంబై :**

మహారాష్ట్ర మంత్రి నితీష్ రాణా సంచలన వ్యాఖ్యలు చేశారు. ముంబై డీఎన్ఏ హిందువులదే అని.., గుండ్రని టోపీలు, గడ్డాలు ఉన్నవారు నాకు ఓటు వేయలేదని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించాయి. నేను హిందువుల ఓట్లతో ఎమ్మెల్యే అయ్యాను. నేను హిందువులకు మద్దతు ఇవ్వకపోతే, ఉర్దూ మాట్లాడే ప్రజలకు మద్దతు ఇస్తానా? అని తెలిపారు. మేము హిందువులమని, మరాఠీ పట్ల కూడా గర్వంగా ఉన్నామని నితేష్ రాణే అన్నారు. జిహాదీలు సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించినట్లే, ఈ ఇద్దరూ (రాజ్, ఉద్ధవ్) కూడా అదే చేస్తున్నారు. హిందువులను .. మరాఠీ సమాజాన్ని విభజించడానికి వర్లి ర్యాలీ నిర్వహించబడిందని ఆయన ఆరోపించారు.



# వరుసగా రెండోరోజు ఢిల్లీని వణికించిన భూకంపం..!

**టీపీఎన్, న్యూఢిల్లీ :**

దేశ రాజధానిలో మరోసారి భూ ప్రకంపనలు సంభవించాయి. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 3.7 గా నమోదైంది. ఢిల్లీతో పాటు హరియాణాలోని పలు చోట్ల భూ ప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూమి కంపించడంతో వరుసగా ఇది రెండోరోజు కావడంతో జనం బెంబేలెత్తుతున్నారు. గురువారం నాడు కూడా ఢిల్లీలో 4.4 తీవ్రతో ప్రకంపనలు వచ్చాయి. నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్, హర్యానాతో సహా పరిసర ప్రాంతాల్లో భూకంపం సంభవించింది. కాగా, శుక్రవారం సాయంత్రం 7.49 గంటలకు ఢిల్లీలో భూకంపం సంభవించినట్టు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకటించింది. భూమి నుంచి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్ర ఉన్నట్టు తెలిపింది. ఝజ్జార్ సమీపంలో భూకంపం రావడంతో ఢిల్లీఎన్సీఆర్ ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఈ రెండు ఘటనల్లో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం చోటు చేసుకోలేదని అధికారులు చెబుతున్నారు.



# రిటైర్మెంట్‌పై ఆర్ఎస్ఎస్ చీఫ్ సంచలన వ్యాఖ్యలు

**టీపీఎన్, నాగ్‌పూర్ :**

బీజేపీలో 75 ఏళ్ల పరిమితి దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మోదీని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ ఆరోపించింది. ఇటీవల మహారాష్ట్రలోని నాగ్ పూర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ రిటైర్మెంట్ పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.

# టెన్నిస్ ప్లేయర్‌ని చంపిన కేసులో కొత్త ట్విస్ట్

- **అవమానాలు భరించలేకనే కూతురిని చంపేశా**
- **పోలీసుల విచారణలో దీపక్ యాదవ్ సంచలన విషయాలు**





**టీపీఎన్, హర్యానా :**

హర్యానాలో టెన్నిస్ ప్లేయర్ ను కాల్చి చంపిన కేసులో కొత్త ట్విస్ట్ చోటు చేసుకుంది. పోలీసుల విచారణలో మృతురాలి తండ్రి దీపక్ యాదవ్ సంచలన విషయాలు వెల్లడించారు. రాధిక ప్రస్తుతం ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ లో 113 వ స్థానంలో ఉంది. అయితే ఇటీవల టెన్నిస్ అకాడమీ ప్రారంభించిన రాధిక అనతి కాలంలో తన కోచింగ్ తో పేరు ప్రఖ్యాతలు సొంతం చేసుకుంది. దీంతో ఇరుగుపొరుగు వారు దీపక్ యాదవ్ ను కూతురు సంపాదనతో బతుకుతున్నావా అది ఓ బతికేనా అని చాలామంది ఎగతాళి చేయడంతో విసిగిపోయిన దీపక్ యాదవ్ తన కూతురిని గన్ తో కాల్చి చంపారు. కాల్పుల సమయంలో రాధిక తల్లి అక్కడే ఉంది. తన కుమార్తె టెన్నిస్ అకాడమీ గురించి ప్రజలు చేసిన నిందలు తనను చాలా బాధించాయని పోలీసుల విచారణలో అంగీకరించాడు. నేను పాలు తెచ్చుకోవడానికి వజీరాబాద్ గ్రామానికి వెళ్ళినప్పుడు, నా కూతురి సంపాదనతో నేను జీవిస్తున్నానని ప్రజలు నన్ను ఎగతాళి చేసేవారు. ఇది నన్ను చాలా బాధపెట్టింది. కొంతమంది నా కూతురి స్వభావాన్ని కూడా ప్రశ్నించారు. నా కూతురిని టెన్నిస్ అకాడమీని మూసివేయమని చెప్పాను. కానీ ఆమె నిరాకరించిందని దీపక్ యాదవ్ పోలీసులకు చెప్పినట్లు సమాచారం. దీపక్ యాదవ్ ఆర్థికంగా బాగానే ఉన్నాడని.... అద్దెల ద్వారా ఆదాయం వస్తుందని తెలిపారు పోలీసులు. తన కుమార్తె అకాడమీని నిర్వహించాల్సిన అవసరం లేదని పోలీసులు పేర్కొన్నారు. గురువారం గురుగ్రామ్‌లోని సుశాంత్ లోక్ ప్రాంతంలోని రెండంతస్తుల ఇంట్లో 25 ఏళ్ల టెన్నిస్ క్రీడాకారిణిని ఆమె తండ్రి కాల్చి చంపడం యావత్ దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మాజీ బ్యాంక్ ఉద్యోగి అయిన దీపక్ యాదవ్, తన కుమార్తె పెరుగుతున్న స్థాయి, రీల్స్ వ్యవహారం మరింత ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది, ముఖ్యంగా ఆమె గురుగ్రామ్ సెక్టార్ 57లో తన సొంత టెన్నిస్ అకాడమీని ప్రారంభించిన తర్వాత తండ్రీ కూతుళ్ల మధ్య మనస్పర్థలు ఎక్కువ అయ్యాయి. ఇటీవల జరిగిన ఒక మ్యాచ్ సందర్భంగా రాధిక భుజానికి గాయం కావడంతో ఆమె టెన్నిస్ ఆడకుండా విరామం తీసుకుంది. అయితే, క్రీడ నుండి పూర్తిగా వైదొలగడానికి బదులుగా, ఆమె యువ టెన్నిస్ ఆటగాళ్లకు శిక్షణ ఇవ్వడానికి ఎంచుకుంది. అకాడమిని మూసివేయాలని ఎంత ఒత్తిడి తెచ్చినా వినిపించుకోలేదు. తన కుమార్తె ఆదాయంతో జీవించడంపై గ్రామంలోని ప్రజలు రాధిక యాదవ్‌ను ఎగతాళి చేయడంతో, ఆమె తండ్రి తన కుమార్తె స్వతంత్ర వ్యాపారాన్ని తీవ్రంగా వ్యతిరేకించడం ప్రారంభించాడని తెలుస్తోంది. ఈ మేరకు పోలీసులు దీపక్ యాదవ్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేశారు పోలీసులు.

# ఒక్క ఆధారం అయినా చూపించగలారా?


- **విదేశీ మీడయాలో విష ప్రచారం చేస్తున్నారు**
- **ఆపరేషన్ సిందూర్ పై దోవల్ ప్రశంసలు**



**టీపీఎన్, న్యూఢిల్లీ :**

ఆపరేషన్ సిందూర్ పై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రశంసలు కురిపించారు. భారత్ స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పాకిస్తాన్ వెన్నులో వణికిపుట్టించిందని చెప్పారు. బ్రహ్మోస్ క్షిపణి అయినా లేదా ఇంటిగ్రేటెడ్ ఎయిర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ అయినా పనిచేసిన వ్యవస్థల పట్ల తాను గర్వపడుతున్నానని అన్నారు.పాకిస్థాన్ దాడుల్లో భారత్‌కు నష్టం జరిగిందని ఒక్క ఆధారం చూపించాలని ఆయన సవాల్ విసిరారు.ఐఐటీ మద్రాస్ లో జరిగిన 62వ స్నాతకోత్సవంలో దోవల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ గురించి ఆయన తొలిసారిగా బహిరంగ వ్యాఖ్యలు చేశారు. విదేశీ పత్రికల్లో చాలా విషయాలు చెప్పబడ్డాయి" అని ఆయన అన్నారు, కానీ పాకిస్తాన్ వల్ల భారత దేశానికి ఏదైనా నష్టం జరిగిందని చూపించే ఛాయాచిత్రాలు లేకపోవడాన్ని ఆయన ఎత్తి చూపారు.

సోషల్ మీడియాలో విదేశీ మీడియా చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు నష్టం వాటిల్లిందని చేస్తున్న ప్రచారం సరికాదని అన్నారు. అదే సమయంలో పాకిస్థాన్, పీవోకేలలో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మన సైన్యం కచ్చితత్వంతో దాడులు నిర్వహించిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి ఫొటోలు కూడా బయటకు వచ్చాయని తెలిపారు. ఎవరు ఎక్కడ ఉన్నారో మాకు ఖచ్చితంగా తెలుసు. మొత్తం ఆపరేషన్ 23 నిమిషాలే పట్టిందన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఆయుధ సంపత్తిని దేశీయంగా రూపొందిస్తోందని అజిత్ దోవల్ తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్‌లోని పలు వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాయని అన్నారు. ఢిల్లీ లక్ష్యంగా పాకిస్థాన్ ప్రయోగించిన ఫతాహ్ 11 బాలిస్టిక్ క్షిపణులను భారత్ బలగాలు మధ్యలోనే సమర్థవంతంగా పేల్చివేశాయని తెలిపారు.



# సీఎంనే అవమానిస్తారా?

- **రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం**

టీపీఎన్, బెంగళూరు : కర్నాటకలో సీఎం కుర్చీ కోసం డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు సిద్ధరామయ్య మాత్రం సీఎం సీటు ఖాళీగా లేదని..ఐదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని చెప్పారు. వీరిద్దరి పంచాయతీ ఢిల్లీకి చేరింది. ఈ మేరకు ఇరువురు నేతలు హస్తినలో మంతనాలు సాగించారు. సొంత పార్టీకి చెందిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఢిల్లీకి వచ్చి అపాయింట్‌మెంట్ కోరితే కలవకుండా అవమానిస్తారా? అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్ణాటకలో కొంతకాలంగా అధికార మార్పిడిపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం ఢిల్లీకి వచ్చారు. రాహుల్ గాంధీని కలవాలని ప్రయత్నించగా ఆయనకు అపాయింట్‌మెంట్ లభించలేదు. ఈ అంశంపై బీజేపీ స్పందిస్తూ, "మీ పార్టీ నేత, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మిమ్మల్ని కలిసేందుకు ఢిల్లీ వరకు వస్తే ఆయనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా అవమానిస్తారా?" అని బీజేపీ నేత అమిత్ మాలవీయ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నాయకులను గాంధీ కుటుంబం అవమానించడం ఇదే మొదటిసారి కాదని ఆయన ఆరోపించారు. గతంలో వీరేంద్ర పాటిల్‌ను రాజీవ్ గాంధీ అప్రజాస్వామికంగా ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి అవమానించారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు సిద్ధరామయ్యపై కుట్ర పన్ని డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పీఠాన్ని లాక్కోవాలని చూస్తున్నప్పటికీ, రాహుల్ గాంధీ మాత్రం ఈ విషయంపై ఆయనతో చర్చలు జరపడానికి అవకాశం ఇవ్వకుండా అవమానించారని విమర్శించారు. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమయ్యారు. అయితే, సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ మాత్రం లభించకపోవడం చర్చనీయాంశంగా మారింది.


# నాకేం తెలియదు.. ఆ డబ్బు నాది కాదు..!

**టీపీఎన్, ముంబై :**

మహారాష్ట్రలో మంత్రి షిర్సాత్ నగదుతో నిండిన సూట్ కేస్ తో కనిపించడం రాష్ట్రంలో రాజకీయంగా పెను దుమారం చెలరేగింది. తన బెడ్ రూమ్ లో సిగరెట్ తాగుతూ కూర్చుని, అతని పక్కనే నగదుతో నిండిన బ్యాగ్ తెరిచి ఉంచిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ విషయాన్ని గమనించాలని సంజయ రౌత్ పోస్టులో సూచించారు. సోషల్ మీడియాలో ఉన్న వీడియోలో, మహారాష్ట్ర సామాజిక న్యాయ మంత్రి షిర్సాత్ తన బెడ్ రూమ్ లో కూర్చుని సిగరెట్ తాగుతూ, అతని పక్కనే డబ్బుతో నిండిన బ్యాగ్ తెరిచి పడి ఉంది. సమీపంలోనే మరో సూట్‌కేస్ కూడా ఉంది. వీడియోలో పెంపుడు కుక్క కూడా కూర్చుని ఉంది.

**'నేను అంత డబ్బు ఉంచుకోవాల్సి వస్తే...'**

"నేను ఒక ప్రయాణం నుండి తిరిగి వచ్చాను. నా బట్టలు విప్పి నా బెడ్ రూమ్ లో కూర్చున్నాను. నా పెంపుడు కుక్క నాతో ఉంది, బహుశా ఆ సమయంలో ఎవరైనా వీడియో తీసి ఉండవచ్చు. డబ్బు గురించి నాకు తెలియదు. నేను అంత డబ్బు ఉంచుకోవాల్సి వస్తే, నేను దానిని అల్మారాలో ఉంచేవాడిని. ఎవరో కావాలనే వీడియో తీసి ఉండాలి, వారు ఉద్దేశపూర్వకంగా ఒక కథను సృష్టిస్తున్నారు అని షిర్సత్ తెలిపారు. ఔరంగాబాద్ (పశ్చిమ) ఎమ్మెల్యే షిర్సాత్ కు ఆదాయపు పన్ను శాఖ నోటీసు జారీ చేసిన ఒక రోజు తర్వాత ఈ వీడియో బయటపడింది. కేంద్ర సంస్థ ముందు తన వైఖరిని త్వరలో స్పష్టం చేస్తానని షిర్సాత్ అన్నారు.





# రష్యాకు భారీగా ఆయుధాలు సరఫరా చేస్తున్న కిమ్

- 40శాతం మందుగుండు సామాగ్రి రష్యాకు తరలింపు
- ప్రతిఫలంగా డబ్బు..టెక్నాలజీ అందజేత

**టీపీఎన్, ఉక్రెయిన్ :**

ఉక్రెయిన్‌లో యుద్ధం కోసం రష్యాకు అవసరమైన మందుగుండు సామగ్రిలో 40 శాతం ఉత్తర కొరియా ఇప్పుడు సరఫరా చేస్తోందని ఉక్రెయిన్ సైనిక నిఘా విభాగం అధిపతి బుడనోవ్ తెలిపారు. ప్యోంగ్యాంగ్ , మాస్కో మధ్య ఈ లోతైన భాగస్వామ్యంలో రష్యా నుండి డబ్బు , సాంకేతికతకు బదులుగా ఉత్తర కొరియా నుండి బాలిస్టిక్ క్షిపణులు, మందుగుండు సామాగ్రిని మార్పిడి చేసుకోవడం జరుగుతుందన్నారు.

**రష్యా-ఉత్తర కొరియా మైత్రిని మరింత బలోపేతం**

గత ఏడాది జూన్‌లో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందంపై సంతకం చేశారు. అప్పటి నుంచి రష్యా ఉత్తర కొరియా మధ్య సైనిక సంబంధాలు మరింత బలపడ్డాయని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. ఈ కూటమి కారణంగా ఉత్తర కొరియా రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో స్వాధీనం చేసుకున్న ఉక్రేనియన్ దళాలను బయటకు వెళ్లగొట్టడంలో పుతిన్ సైన్యానికి సహాయం చేయడానికి వేలాది మంది సైనికులను .. మిలియన్ల కొద్దీ ఫిరంగిదళాలను పంపిందని నివేదికలు చెబుతున్నాయి.

**యుద్ధంలో రష్యాకు కిమ మద్దతు**

పుతిన్ సైన్యానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ఉత్తరకొరియా నియంత కిమ్ ప్రతిజ్ఞ చేసినట్టు తెలుస్తోంది. అందుకే యుద్ధంలో రెండు దేశాలు సహాయ సహకారాలు అందిపుచ్చుకుంటున్నాయని తెలిపారు. ప్రతిఫలంగా రష్యా నుంచి భారీగా ఉత్తరకొరియా లబ్ధి పొందుతుందని చెప్పారు.

**ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతు**

ఈ పరిణామాల మధ్య, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్‌కు కీలకమైన వైమానిక రక్షణతో సహా ఆయుధ సరఫరాలను తిరిగి ప్రారంభించాలని ఆదేశించారు. పుతిన్ "చాలా మందిని చంపేశారని ఆయన ఆరోపించారు. రష్యా నాయకుడు అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవడం అర్థరహితం అన్నారు. అమెరికా నిరంతర మద్దతు , అదనపు వైమానిక రక్షణ వ్యవస్థలకు సామర్థ్యంపై బుడనోవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ చర్చల సందర్భంగా పుతిన్ గత వారం ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ, రష్యా తన యుద్ధ లక్ష్యాల విషయంలో "వెనుకడుగు వేయదు" అని అన్నారు. ఇటీవల కాలంలో రష్యా ఇప్పటికే రికార్డు సంఖ్యలో డ్రోన్‌లతో ఉక్రెయిన్‌పై దాడి చేసింది. ఈనెల 9న 728 డ్రోన్‌లను ప్రయోగించి, నివాస భవనాలు , మౌలిక సదుపాయాలను దెబ్బతీసింది. రష్యాఉక్రెయిన్ సంఘర్షణ దృష్ట్యా, జూన్ నెలలో మూడు సంవత్సరాలలో అత్యధిక మంది పౌరులు చనిపోయారు. సుమారు 232 మంది మరణించారని ,1,343 మంది గాయపడ్డారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది.

# పాక్ ఆర్మీ ఛీఫ్ విలాసవంతమైన విదేశీ పర్యటనలు

**టీపీఎన్, పాకిస్తాన్ :**



పాకిస్తాన్ ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. సరైన పౌష్టికాహారం లేక అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చుట్టూ పుష్కలంగా వనరులు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకోవడంలో ఘోరంగా విఫలమైందనే విమర్శలు ఉన్నాయి. అక్కడ ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారిన దేశంలో డెవలప్ గురించి మాట్లాడుకోడం హాస్యాస్పదంగానే అనిపిస్తోంది. కానీ పాకిస్తాన్ సైన్యాధిపతి అసిం మునీర్ మాత్రం లగ్జరీ లైఫ్ అనుభవిస్తుంటాడు. ప్రజలు ఏమైతే నాకెంటీ అనే ధోరణిలో ఉంటుంది ఆయన వ్యవహార శైలి. బయటకు అడుగు పెట్టాలంటే రాజు మాదిరి..మందీ మార్బలంతో నానా హంగామా ఉంటుంది. ఇక విదేశీ పర్యటనలకు ప్రైవేట్ జెట్ లో ప్రయాణిస్తారు.

**ప్రైవేట్ జెట్‌లో ప్రయాణం**

ఈ నెలలో శ్రీలంకను సందర్శించనున్నారు. ఆయన శ్రీలంక పర్యటన చాలా రాజరికంగా ఉండబోతోందని, అందులో ఆయన ప్రైవేట్ జెట్‌లో ప్రయాణించి.. హెలికాప్టర్‌లో శ్రీలంక చుట్టూ తిరుగుతారని చెబుతున్నారు. తమ సైన్యాధిపతి పర్యటనపై పేద పాకిస్తాన్ ప్రజలు మాత్రం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

**విలాసవంతమైన ప్రపంచంలో జీవనం**

పాకిస్తాన్ ప్రజలు పేదరికంతో సతమతమవుతుండగా ప్రధాని షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం కొన్నిసార్లు అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF)కి, కొన్నిసార్లు చైనా వంటి దేశాలకు డబ్బు కోసం అడుక్కుంటుంది. కానీ ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ వేరే విలాసవంతమైన ప్రపంచంలో నివసిస్తున్నారు. మునీర్ ఈనెల 20 నుంచి 24 మధ్య శ్రీలంకలో పర్యటించనున్నారు. ఇది దౌత్య పర్యటనలాగా కనిపించడం లేదు. పన్ను చెల్లింపుదారుల డబ్బుతో రాజ మాదిరి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ ఎంజాయ్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**హెలికాప్టర్లలో మాత్రమే ప్రయాణం**

మునీర్ రాబోయే విదేశీ పర్యటన చాలా విలాసవంతంగా ఉండబోతోంది. దీనిలో అతను ప్రత్యేక విమానంలో శ్రీలంకకు వెళ్తాడు. శ్రీలంక పర్యటనలో, అతను బైక్ ఎస్కార్ట్‌లను ఆస్వాదిస్తాడు. విలాసవంతమైన నగరాల పర్యటనకు వెళ్తాడు. మునీర్ శ్రీలంకలో పర్యాటకాన్ని కూడా ఆస్వాదిస్తాడు. దీని కోసం అతను వాహనాలను ఉపయోగించడు. హెలికాప్టర్లను మాత్రమే ఉపయోగిస్తాడు. శ్రీలంకలోని ప్రసిద్ధ సిగిరియా రాక్ ఫోర్ట్ ఆడమ్స్ శిఖరాన్ని చూడటానికి అతను హెలికాప్టర్‌లో వెళ్తాడు.పాకిస్తాన్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది.ఇక్కడ విదేశీ అప్పు $133 బిలియన్లను దాటింది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం గరిష్ట స్థాయిలో ఉన్నాయి. మూడు పూటలా తినడానికి తిండి కూడా దొరకడం లేదు. అటువంటి పరిస్థితిలో అసిమ్ మునీర్ విలాసవంతమైన పర్యటనలు చేయడంపై అక్కడి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# లేజర్ యుద్ధం యుగం ప్రారంభం

- ఆపరేషన్ సిందూర్‌లో లేజర్ శక్తిని చూపించిన భారత్

**టీపీఎన్, స్పెషల్‌డెస్క్ :**



టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కడంతో డ్రోన్లు, క్షిపణులతో దాడులకు బదులు... ఇప్పుడు లేజర్ యుద్ధం యుగం ప్రారంభమైంది. విదేశీ విమానాలపై లేజర్‌లను ప్రయోగించిందని చైనాపై ఆరోపణలు రావడం ఇదే మొదటిసారి కాదు. అయితే, చైనా ప్రతిసారీ దానిని ఖండిస్తూనే ఉంది. అయితే, ఈ సంఘటన మరోసారి తీవ్రతరం అవుతున్న లేజర్ ఆయుధ పోటీపై చర్చను లేవనెత్తింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సైన్యాలు. రక్షణ ప్రయోగశాలలు గాలిలో లక్ష్యాలను నిలిపివేయగల సామర్థ్యం ఉన్న శక్తివంతమైన లేజర్ కిరణాల కొత్త తరగతిని అభివృద్ధి చేయడంలో నిమగ్నమై ఉన్నాయి.ప్రస్తుత పరిస్థితుల్లో చైనా , జర్మనీ మధ్య ఉద్రిక్తత నెలకొంది. ఈ ఉద్రిక్తతకు కారణం జర్మన్ విమానంలో ఉపయోగించినట్లు చెప్పబడుతున్న లేజర్. స్పష్టంగా కొంతకాలం క్రితం ఎర్ర సముద్రంలో జరిగిన ఈ సంఘటనపై జర్మనీ కోపంగా ఉంది. చైనా ఈ ఆరోపణలను తిరస్కరిస్తోంది. వాస్తవానికి ఇటీవల జర్మన్ సిబ్బందితో ఎగురుతున్న ఒక పౌర విమానం సముద్రంలో లేజర్ పుంజంతో లక్ష్యంగా పెట్టుకుందని కనుగొన్నారు.పైలట్ లేజర్ పుంజం పరిధిలోకి రాగానే, అతను వెంటనే జిబౌటిలోని యూరోపియన్ స్థావరానికి తిరిగి వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. కానీ జర్మన్ రక్షణ మంత్రిత్వ శాఖ ఈ లేజర్ పుంజం ఎక్కడి నుండి ప్రయోగించబడిందో దర్యాప్తు ప్రారంభించింది. ఆడెన్ గల్ఫ్ సమీపంలోని అరేబియా సముద్రంలో ఉన్న చైనా యుద్ధ నౌక నుండి లేజర్ పుంజం ప్రయోగించబడిందని జర్మన్ దర్యాప్తులో తేలింది. ఈ సంఘటనను తీవ్రమైన భద్రతా ముప్పుగా పేర్కొంటూ జర్మన్ ప్రభుత్వం తన అసంతృప్తిని వ్యక్తం చేసింది. డ్రోన్లు, క్షిపణులను నాశనం చేయడానికి లేజర్ కిరణాలను ఉపయోగించవచ్చు. అలాగే, శక్తివంతమైన లేజర్ కిరణాల ద్వారా ఫైటర్ పైలట్లను అంతం చేయవచ్చు. విమానాలను నాశనం చేయడం సాధ్యమవుతుంది. రష్యాఉక్రెయిన్ యుద్ధం నుండి ఇజ్రాయెల్ఇరాన్ మధ్య 12 రోజుల యుద్ధం, భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఆపరేషన్ సిందూర్ వరకు, డ్రోన్ ఆయుధాలను పెద్ద ఎత్తున ఉపయోగించినప్పటికీ, లేజర్ కిరణాలను యాంటీడ్రోన్ వ్యవస్థలలో కూడా ఉపయోగించారు.

**ఆపరేషన్ సిందూర్‌లో లేజర్ శక్తిని చూపించిన భారత్**

ఆపరేషన్ సిందూర్ సమయంలో, భారతదేశం స్వదేశీ D4 యాంటీడ్రోన్ వ్యవస్థను ఉపయోగించింది. ఇది 2 కిలోవాట్ సామర్థ్యం గల బీమ్‌తో దాదాపు ఒక కిలోమీటరు దూరంలో ఉన్న డ్రోన్‌లను కూల్చివేసగలదు. బహుళ దశల యాంటీడ్రోన్ గ్రిడ్ ద్వారా పాకిస్తాన్ పంపిన డ్రోన్ సమూహాన్ని కూడా భారతదేశం విజయవంతంగా కూల్చివేసింది. రక్షణ మంత్రిత్వ శాఖ అధికారుల ప్రకారం ఈ వ్యవస్థను కేవలం 24 నెలల రికార్డు సమయంలో అభివృద్ధి చేశారు.భారతదేశం ఇటీవల 30 కిలోవాట్ల సామర్థ్యం గల యాంటీడ్రోన్ గన్‌ను కూడా విజయవంతంగా పరీక్షించింది. DRDO యొక్క సెంటర్ ఫర్ హై ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్ లేజర్ డైరెక్ట్ వెపన్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. ఇది చాలా దూరం నుండి కూడా పెద్ద సంఖ్యలో డ్రోన్‌లను నాశనం చేయగలదు. ఈ ఆయుధంతో, భారతదేశం అధిక శక్తి లేజర్ ఆయుధాలను కలిగి ఉన్న ఎంపిక చేసిన దేశాల జాబితాలో చేరింది.భారతదేశం అధిక కిలోవాట్ సామర్థ్యం కలిగిన లేజర్ ఆయుధాల అభివృద్ధిపై వేగంగా కృషి చేస్తోంది. ఎందుకంటే అలాంటి ఆయుధాల సహాయంతో, శత్రు పరికరాలను చాలా దూరంలో నాశనం చేయవచ్చు. ఉపగ్రహాలను కూడా నిలిపివేయవచ్చు.. నాశనం చేయవచ్చు. భారతదేశం ఇప్పటికే తన అగ్ని5 క్షిపణితో తన ఉపగ్రహ నిరోధక సామర్థ్యాన్ని నిరూపించుకుంది. ఆపరేషన్ శక్తి కింద, 2019లో, భారతదేశం ఈ శక్తి యొక్క నమూనాను ప్రపంచానికి చూపించింది.

**ఎవరి దగ్గర ఎంత లేజర్ శక్తి ఉంది?**

గత మూడు సంవత్సరాలలో జరిగిన యుద్ధాలు , ఘర్షణల్లో క్షిపణులు , డ్రోన్లు ఎక్కువగా ఉపయోగించిన ఆయుధాలు. దీనితో పాటు, బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థలు యాంటీడ్రోన్ వ్యవస్థలు కూడా ఎక్కువగా ఉపయోగించబడుతున్నాయి. కానీ దాడి చేసే క్షిపణిని కూల్చివేసేందుకు, క్షిపణి రక్షణ వ్యవస్థ అనేక క్షిపణులను ప్రయోగించాల్సి ఉంటుంది. యుద్ధం చాలా కాలం పాటు కొనసాగితే, ఏ దేశం ఎంత పెద్ద క్షిపణుల నిల్వను కలిగి ఉందో .. వాటిని తయారు చేయగల సామర్థ్యాన్ని బట్టి ఫలితం నిర్ణయించబడుతుంది. అటువంటి పరిస్థితిలో, ప్రతి పెద్ద దేశం ఇప్పుడు లేజర్ లేదా మైక్రోవేవ్ ఆధారిత ఆయుధాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తోంది. ఎందుకంటే ఇందులో దాడి చేసే డ్రోన్ లేదా క్షిపణిని కేవలం ఒక లేజర్ లేదా మైక్రోవేవ్ బీమ్‌తో కాల్చివేయవచ్చు. అంటే, ఖరీదైన క్షిపణులకు బదులుగా, పనిని కేవలం ఒక లేజర్ బీమ్‌తో పూర్తి చేయవచ్చు. అమెరికా తన యుద్ధనౌక USS ప్రిబుల్‌లో హీలియోస్ (హై ఎనర్జీ లేజర్ అండ్ ఆప్టికల్ డాజ్లర్ అండ్ సర్వైలెన్స్)ను అధికారికంగా మోహరించింది. దాదాపు 70 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన హీలియోస్ వ్యవస్థ చాలా శక్తివంతమైంది ఇది డ్రోన్‌ను మాత్రమే కాకుండా 8 కి.మీ దూరంలో ఉన్న పడవను కూడా నాశనం చేయగలదు. దీనితో పాటు, హీలియోస్‌తో విస్తృతమైన నిఘా కూడా చేయవచ్చు.2014లో USS పోన్స్ యుద్ధనౌకలో లేజర్ వెపన్ సిస్టమ్స్ లేదా లాన్స్ ద్వారా హై ఎనర్జీ డైరెక్టెడ్ వెపన్స్‌ను అమెరికా ప్రవేశపెట్టింది. ఇది 30 కిలోవాట్ల సాలిడ్ స్టేట్ లేజర్‌ను ఉపయోగిస్తుంది.రష్యా కూడా PERESVET లేజర్ ఆయుధ వ్యవస్థను అభివృద్ధి చేసింది. దాదాపు 100 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన ఈ ఆయుధాన్ని సుదూర ప్రాంతాలలోని శత్రు నిఘా పరికరాలను నిలిపివేయడానికి ఉపయోగిస్తారు. నిఘా విమానాలను మరియు వాటిని గుర్తించడానికి పంపిన తక్కువకక్ష్య ఉపగ్రహాలను నిలిపివేయడానికి రష్యా తన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులతో దీనిని ఉపయోగిస్తుందని చెబుతారు. దీనిని ప్రపంచంలోని ఏకైక ఉపగ్రహ వ్యతిరేక లేజర్ ఆయుధం అని కూడా పిలుస్తారు.



# భారత్‌తో బంధం కోరుకుంటున్న చైనా..!

**టీపీఎన్, చైనా :**

ఆసియాలో చైనా తర్వాత అత్యంత కీలకమైన దేశంగా భారత్ నిలుస్తోంది. అయితే, భారత్ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు చైనా ప్రయత్నిస్తోంది. పాకిస్తాన్ తర్వాత చైనా మరో శత్రుదేశంగా మారుతూ, తరచూ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దీంతో భారత్ పాకిస్తాన్, చైనా రెండింటి నుంచి సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇదే సమయంలో అమెరికా సుంకాల పేరుతో ఒత్తిడి తెస్తూ వాణిజ్య ఒప్పందాల కోసం బలవంతం చేస్తోంది. ఈ నేపథ్యంలో చైనా అమెరికాకు షాక్ ఇచ్చేలా వ్యవహరిస్తోంది. చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యూ జింగ్, భారత్‌చైనా సంబంధాలు కీలక దశకు చేరుకున్నాయని జులై 2025లో ఎక్స్ వేదికపై ప్రకటించారు. ఈ రెండు ఆసియా శక్తుల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి చైనా సిద్ధంగా ఉందని ఆమె సూచించారు. అయితే, రికార్డు స్థాయిలో ఉన్న వాణిజ్య లోటు మరియు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఈ సంబంధాలను సంక్లిష్టంగా మార్చాయి. గతంలో గల్వాన్ లోయ ఘర్షణ వంటి సంఘటనల తర్వాత, రెండు దేశాలు సంబంధాలను స్థిరీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని యూ జింగ్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. పరస్పర గౌరవం, సహకారంతో ముందుకు సాగాలని చైనా కోరుకుంటోందని ఆమె స్పష్టం చేశారు, ఇది దౌత్యపరమైన ఒత్తిడిని తగ్గించే ప్రయత్నంగా కనిపిస్తోంది.

**దౌత్య సంబంధాలలో సానుకూల మార్పులు**

2024 అక్టోబర్‌లో సరిహద్దు ఒప్పందం తర్వాత భారత్‌చైనా సంబంధాలలో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి. 2020 నుంచి కొనసాగుతున్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించడానికి ఈ ఒప్పందం సహాయపడింది. యూ జింగ్ వ్యాఖ్యలు మరింత సంభాషణ, సహకారానికి తలుపులు తెరిచే ఉద్దేశంతో ఉన్నాయని అనిపిస్తుంది. చైనా భారత్‌తో ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను మెరుగుపరచడానికి ఆసక్తి చూపుతోందని ఈ సందేశం సూచిస్తోంది.

**రికార్డు స్థాయిలో వాణిజ్య లోటు**

202425 ఆర్థిక సంవత్సరంలో భారత్‌చైనా వాణిజ్య లోటు 99.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది, ఇది గతంతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల. భారత్ చైనా నుంచి 113.45 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకోగా, ఎగుమతులు కేవలం 14.25 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఎలక్ట్రానిక్స్, సోలార్ సెల్స్, ఎలక్ట్రిక్ బ్యాటరీల వంటి హైటెక్ ఉత్పత్తుల దిగుమతులు పెరగడం ఈ లోటుకు ప్రధాన కారణం. అయితే, భారత్ ఎగుమతులు ఇనుప ఖనిజం, పత్తి, సముద్ర ఉత్పత్తుల వంటి తక్కువ విలువ ఉత్పత్తులపై ఆధారపడటం ఈ అసమతుల్యతను తీవ్రతరం చేస్తోంది.

**ప్రాంతీయ స్థిరత్వానికి చైనా కట్టుబాటు**

భారత్‌పాకిస్తాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చలను స్వాగతిస్తూ, చైనా ప్రాంతీయ స్థిరత్వానికి కట్టుబడి ఉందని యూ జింగ్ పేర్కొన్నారు. ఈ చర్చలను జాగ్రత్తగా గమనిస్తున్నామని, అవసరమైతే సహాయక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. గతంలో పాకిస్తాన్‌కు సైనిక మద్దతు ఇచ్చిన చైనా, ఇప్పుడు దౌత్యపరమైన సమతుల్యతను కోరుకుంటున్నట్లు ఈ వైఖరి సూచిస్తుంది.

**చైనా వ్యూహంలో మార్పు**

2025లో చైనా ఉత్పత్తులపై అమెరికా విధించిన 104% వరకు భారీ సుంకాలు చైనా ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచాయి. ఈ నేపథ్యంలో, యూ జింగ్ ఏప్రిల్ 2025లో భారత్‌తో కలిసి 'అమెరికా సుంకాలను ఎదుర్కోవాలని' పిలుపునిచ్చారు, ఇది చైనా వ్యూహాత్మక మార్పును సూచిస్తుంది. అమెరికా మార్కెట్‌లో తమ ఉత్పత్తులు ఖరీదైనవిగా మారడంతో, చైనా భారత్ వంటి ప్రత్యామ్నాయ మార్కెట్‌లపై దృష్టి సారిస్తోంది.



## సానుకూల గ్లోబల్ సంకేతాలతో భారత స్టాక్ మార్కెట్ స్థిర ప్రారంభం..!

**టీపీఎన్, ముంబై :**
సానుకూల అంతర్జాతీయ సంకేతాలు, అలాగే PSU బ్యాంకులు మరియు ఐటీ రంగాల్లో ప్రారంభంలో ఉన్న కొనుగోళ్ల ఆసక్తి కారణంగా, భారత స్టాక్ మార్కెట్ సోమవారం స్థిరంగా ప్రారంభమైంది. ఉదయం 9:27 IST సమయంలో, BSE సెన్సెక్స్ స్వల్పంగా 1.35 పాయింట్లు పెరిగి 84,057.55 వద్ద ట్రేడవుతుండగా, NSE నిఫ్టీ కూడా 6.50 పాయింట్లు లేదా 0.03% పెరిగి 25,644.30 వద్ద కొనసాగింది. నిఫ్టీ బ్యాంక్ 15.15 పాయింట్ల లాభంతో 57,459.05 వద్ద కొనసాగింది.
మార్కెట్ విశ్లేషకుల ప్రకారం, పశ్చిమాసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుతుండడం, అలాగే బ్రెంట్ క్రూడ్ ధరలు బ్యారెల్‌కు $67కి పడిపోవడం వంటి అంశాలు మార్కెట్ మనోభావాలకు మద్దతు ఇవ్వడంలో కీలకంగా నిలిచాయి.
అమెరికాచైనా, అమెరికాభారత్ మధ్య వాణిజ్య చర్చల్లో సానుకూలత కనబడుతున్నట్టు వచ్చిన నివేదికలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచుతున్నాయి.
జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ డాక్టర్ వీకే విజయకుమార్ మాట్లాడుతూ, గత రెండు వారాల మార్కెట్ ర్యాలీలకు HDFC బ్యాంక్, ICICI బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ & టౌబ్రో వంటి లార్జ్ క్యాప్ స్టాక్స్ ప్రధాన కారణమని తెలిపారు. ఇవి బలమైన సంస్థాగత కొనుగోళ్లకు కేంద్రంగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు.
**మిడ్క్యాప్ మరియు స్మాల్‌క్యాప్ స్టాక్‌లు కూడా లాభాలు నమోదు చేశాయి.**
- నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 220.90 పాయింట్లు (0.37%) పెరిగి 59,606.05 వద్దకు చేరింది.
- నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 153.35 పాయింట్లు (0.81%) పెరిగి 19,130.15 వద్ద స్థిరపడింది.

**సెన్సెక్స్‌లో నష్టపోయిన టాప్ షేర్లు:**
- M&M
- కోటక్ మహీంద్రా బ్యాంక్
- భారతి ఎయిర్‌టెల్
- HDFC బ్యాంక్
- NTPC
- అల్ట్రాటెక్ సిమెంట్

**లాభాల్లో కొనసాగిన షేర్లు:**
- ట్రెంట్
- SBI
- లార్సెన్ & టౌబ్రో
- ఆక్సిస్ బ్యాంక్
- హిందుస్తాన్ యూనిలీవర్

డాలర్ ఇండెక్స్ బలహీనత విదేశీ పెట్టుబడిదారులకు లాభదాయకంగా మారింది. రిటైల్ పెట్టుబడిదారుల్లో కొనసాగుతున్న ఆశావాదం దేశీయ పెట్టుబడుల ప్రవాహాన్ని సమర్థిస్తోంది.
నిపుణుల సూచన ప్రకారం, ప్రస్తుత బుల్లిష్ మార్కెట్ ట్రెండ్‌ను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి కొనసాగించడం సమంజసం. అయితే, మార్కెట్ ఇప్పటికే ఎక్కువగా విలువపడినందున కొత్త పెట్టుబడులు చేపడుతున్నప్పుడు జాగ్రత్త అవసరమని హెచ్చరిస్తున్నారు.
**జూన్ 27న:**
విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIIs) ₹1,397.02 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు.
దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (DIIs) ₹588.93 కోట్ల విలువైన షేర్లను విక్రయించి నికర విక్రేతలుగా నిలిచారు.
ఆసియా మార్కెట్లు మిశ్రమ ధోరణి చూపించాయి —
చైనా, బ్యాంకాక్, జపాన్, సియోల్, జకార్తా మార్కెట్లు లాభాల్లో ట్రేడ్ అయ్యాయి; అయితే హాంకాంగ్ మార్కెట్ నష్టాల్లో ట్రేడవుతోంది.

# నష్టాలతో ముగిసిన మార్కెట్లు



భారత ఈక్విటీ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. BSE సెన్సెక్స్ మరియు NSE నిఫ్టీలు ప్రారంభంలో లాభాల్లో ప్రారంభమై తర్వాత క్రమంగా దిగజారాయి. HDFC బ్యాంక్, లార్సెన్ & టౌబ్రో, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి ప్రధాన స్టాల్లో అమ్మకాల ఒత్తిడి కొనసాగడంతో సూచీలు నష్టాల్లో ముగిశాయి.
అమెరికా వాణిజ్య సుంకాల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో, విదేశీ పెట్టుబడిదారుల ఉపసంహరణ, అలాగే అంతర్జాతీయ మార్కెట్ల నుండి వచ్చిన మిశ్రమ సంకేతాలు, మార్కెట్ మానసికతపై ప్రభావం చూపాయి.
30 షేర్లతో కూడిన BSE సెన్సెక్స్, ప్రారంభ లాభాలు కోల్పోయి 287.60 పాయింట్లు లేదా 0.34% తగ్గి 83,409.69 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో ఇది 546.52 పాయింట్లు పతనమై 83,150.77 కనిష్ఠ స్థాయిని తాకింది. NSE నిఫ్టీ కూడా 88.40 పాయింట్లు లేదా 0.35% నష్టంతో 25,453.40 వద్ద ముగిసింది.
**సెన్సెక్స్‌లో ఎక్కువ నష్టాలు:**
బజాజ్ ఫిన్‌సర్వ్
లార్సెన్ & టౌబ్రో
బజాజ్ ఫైనాన్స్
HDFC బ్యాంక్
భారత్ ఎలక్ట్రానిక్స్
కోటక్ మహీంద్రా బ్యాంక్
అంతే కాకుండా కొన్ని స్టాక్స్ మార్కెట్ పతనాన్ని అడ్డుకున్నాయి, వాటిలో:
టాటా స్టీల్
ఏషియన్ పెయింట్స్
అల్ట్రాటెక్ సిమెంట్
ట్రెంట్
వినోద్ నాయర్, జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ ప్రకారం, "సుంకాల గడువు సమీపిస్తున్నదీ, గ్లోబల్ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితులు పెట్టుబడిదారులను జాగ్రత్తగా వ్యవహరించడానికి దారితీశాయి. ఇప్పుడు ఫోకస్ Q1 ఫలితాలపై ఉంది, ఇవి చాలా అంచనాలతో ఎదురుచూస్తున్నాయి."
సానుకూల ఆర్థిక సూచికలు కూడా కొన్ని ఆశాజనక సంకేతాలు ఇచ్చాయి. HSBC ఇండియా మాన్యుఫాక్చరింగ్ PMI జూన్‌లో 58.4కి చేరింది, ఇది మే నెలలోని 57.6 నుండి 14 నెలల గరిష్ఠం. ఉపాధి స్థాయిలు కూడా గణనీయంగా మెరుగయ్యాయి, ఇది పరిశ్రమలో విశ్వాసాన్ని సూచిస్తోంది.
అయితే, జూన్‌లో స్థూల GST ఆదాయం ₹1.84 లక్షల కోట్లకు తగ్గింది, ఇది గత రెండు నెలలలో ₹2 లక్షల కోట్ల కంటే ఎక్కువగా ఉన్న దాన్ని దాటి తగ్గడాన్ని సూచిస్తోంది. అయినప్పటికీ, ఇది గత సంవత్సరం అదే నెలతో పోలిస్తే 6.2% వృద్ధి చూపింది.
**ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి:**
దక్షిణ కొరియా కోస్పీ,
జపాన్ నిక్కీ 225,
చైనా షాంఘై కాంపోజిట్ — ఇవన్నీ నష్టాలతో ముగిశాయి.
హాంకాంగ్ హాంగ్ సెంగ్ మాత్రం లాభాలతో ముగిసింది.

## 2026లో భారత్ వాణిజ్య లోటు $300 బిలియన్లు : ICICI బ్యాంక్ నివేదిక

**టీపీఎన్, ముంబై :**
ICICI బ్యాంక్ తాజా అంచనాల ప్రకారం, 202526 ఆర్థిక సంవత్సరంలో భారత్ వాణిజ్య లోటు $300 బిలియన్లకు పెరిగే అవకాశం ఉంది. ఇది గత సంవత్సరాలతో పోలిస్తే మరింత పెరుగుదల. 202425లో వాణిజ్య లోటు $287 బిలియన్లు కాగా, 202324లో ఇది $245 బిలియన్లు. తాజా అంచనాల ప్రకారం, ఇది **జీడీపీలో సుమారు 7%**ను సూచిస్తుంది.
బ్యాంక్ తెలిపిన ప్రకారం, వాణిజ్య లోటు పెరుగుతున్న ప్రధాన కారణం నాన్‌ఆయిల్ ఎగుమతుల బలహీనత. ఇవి వేగంగా పెరుగుతున్న దిగుమతులతో పోలిస్తే సరిపడలేకపోతున్నాయి. అంతేకాక, బలమైన దేశీయ ఆర్థిక వృద్ధి కారణంగా దిగుమతుల పరిమాణం పెరుగుతుంది, దీని వలన ఎగుమతులుదిగుమతుల మధ్య తేడా మరింత విస్తరిస్తోంది.
అయితే, ఈ లోటుతోపాటు ఒక సానుకూల అంశం కూడా ఉంది. సర్వీసుల ఎగుమతులు మరియు ప్రవాస భారతీయుల రెమిటెన్సులు వంటి స్థిరమైన ఆదాయాలు, కరెంట్ అకౌంట్ లోటును (CAD) **జీడీపీలో 0.7% (దాదాపు $30 బిలియన్లు)**గా నియంత్రించగలవని ICICI అంచనా వేస్తోంది. కరెంట్ అకౌంట్ లోటులో వాణిజ్య లోటుతో పాటు పెట్టుబడి ఆదాయాలు, రెమిటెన్సులు వంటి ఇతర విదేశీ ఆదాయాలు కూడా ప్రభావం చూపుతాయి.
వాణిజ్య లోటు అంటే, దేశం దిగుమతి చేసుకునే వస్తువుల విలువ, ఎగుమతుల విలువ కంటే అధికంగా ఉన్నప్పుడు ఏర్పడే పరిస్థితి. భారత్‌లో ఇది ఒక పదేపదే ఎదురయ్యే సమస్యగా మారింది. ముఖ్యంగా చమురు రంగం తప్ప మిగిలిన రంగాల్లో ఎగుమతుల పోటీతత్వం మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉంది.
ఈ నేపథ్యంలో, నాన్‌ఆయిల్ ఎగుమతులను ప్రోత్సహించడం, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం ద్వారా **దేశం మొత్తం బహిరంగ ఆర్థిక స్థిరత్వం (బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్)**ను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని బ్యాంక్ నివేదిక స్పష్టం చేసింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశీయ ఆర్థిక వ్యవస్థ నేపథ్యంలో, రాబోయే రోజుల్లో ఈ వాణిజ్య అసమతుల్యతలను సమర్థవంతంగా ఎదుర్కోవడం చాలా కీలకమని హెచ్చరించింది.




## చమురు ధరల పెరుగుదల, మార్కెట్ అనిశ్చితి మధ్య రూపాయి 9 పైసలు క్షీణత!

టీపీఎన్, ముంబై : భారత రూపాయి బుధవారం అమెరికా డాలర్‌తో పోలిస్తే 9 పైసలు బలహీనమై 85.68 వద్ద ముగిసింది. దేశీయ స్టాక్ మార్కెట్లలోని నష్టాలు, ముడి చమురు ధరల పెరుగుదల, డాలర్ బలపడటం రూపాయిపై ఒత్తిడికి దారితీశాయి.
ఫారెక్స్ ట్రేడర్లు పేర్కొన్నట్లుగా, భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందం తుది దశలో ఉన్న నేపథ్యంలో, ట్రేడర్లు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. ఈ ఒప్పందంపై ఉన్న ఆశలు మొదట్లో మార్కెట్లకు కొంత మద్దతుగా నిలిచినా, సుంకాలు మరియు మార్కెట్ యాక్సెస్‌పై ఉన్న స్పష్టతలేమి రూపాయి బలాన్ని దెబ్బతీసింది.
ఇంటర్‌బ్యాంక్ విదేశీ మారకద్రవ్య మార్కెట్‌లో రూపాయి 85.59 వద్ద ట్రేడింగ్ ప్రారంభించగా, ట్రేడింగ్ సమయంలో 85.57 నుండి 85.75 మధ్య చలనం కనిపించి, చివరకు 85.68 వద్ద ముగిసింది. గత సెషన్‌లో రూపాయి 85.59 వద్ద ముగిసింది.
అంతర్జాతీయంగా డాలర్ బలాన్ని సూచించే డాలర్ ఇండెక్స్ 0.14% పెరిగి 96.95కి చేరుకుంది. ఇదే సమయంలో బ్రెంట్ క్రూడ్ ధరలు 0.92% పెరిగి బ్యారెల్‌కి $67.73కి చేరాయి. ఇవి భారత్ దిగుమతి బిల్లును పెంచే ప్రమాదం ఉన్నందున రూపాయిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.
మిరే యాసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనుజ్ చౌధరి మాట్లాడుతూ, "జులై 9 గడువు సమీపిస్తున్న నేపథ్యంలో వాణిజ్య ఒప్పందంపై స్పష్టత లేకపోవడం రూపాయిపై ఒత్తిడిని పెంచుతోంది. డొనాల్డ్ ట్రంప్ తాజా వ్యాఖ్యలు కూడా ట్రేడర్లను అప్రమత్తంగా ఉంచుతున్నాయి" అని పేర్కొన్నారు.
వాషింగ్టన్‌లో జరుగుతున్న భారత్‌అమెరికా వాణిజ్య చర్చలలో భారత బృందం, ముఖ్యంగా శ్రమాధారిత ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ ప్రవేశం కోసం కృషి చేస్తోంది. వాణిజ్య విభాగ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని బృందం జులై 9కి ముందు తాత్కాలిక ఒప్పందాన్ని ఖరారు చేయాలనే లక్ష్యంతో చర్చలు జరుపుతోంది.
గ్లోబల్ మార్కెట్లలో మాత్రం కొంత సానుకూలత కనిపిస్తోంది. ఇజ్రాయెల్‌ఇరాన్ మధ్య కాల్పుల విరమణ, సానుకూల అంతర్జాతీయ మూడ్ రూపాయికి కొంత మద్దతును అందించవచ్చని అనుజ్ చౌధరి అంచనా వేశారు. USDINR స్పాట్ రేటు సమీప కాలంలో 85.45 నుంచి 86.05 మధ్య ట్రేడయ్యే అవకాశం ఉందని తెలిపారు.
దేశీయ ఈక్విటీ మార్కెట్ల విషయానికొస్తే, BSE సెన్సెక్స్ 287.60 పాయింట్లు పడిపోయి 83,409.69 వద్ద ముగిసింది, నిఫ్టీ 88.40 పాయింట్లు నష్టపోయి 25,453.40 వద్ద ముగిసింది. అయితే, ఒక పాజిటివ్ సంకేతంగా, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIIs) ₹890.93 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు, నికరంగా వారు కొనుగోలుదారులుగా నిలిచారు.



## మే 2025లో 9 నెలల కనిష్ఠానికి భారత పారిశ్రామిక వృద్ధి



**టీపీఎన్, న్యూఢిల్లీ :**
భారతదేశ పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి **మే 2025లో కేవలం 1.2%**కు పరిమితమైందని జాతీయ గణాంక కార్యాలయం (NSO) వెల్లడించింది. ఇది గత 9 నెలల కనిష్ఠస్థాయిగా నిలిచింది. విద్యుత్ ఉత్పత్తి మరియు గనుల రంగాల్లో తీవ్ర మందగమనం ఈ వృద్ధి తగ్గుదలకు ప్రధాన కారణాలుగా గుర్తించబడింది.
ఈ గణాంకం ఏప్రిల్‌లో నమోదైన 2.6% వృద్ధితో పోలిస్తే గణనీయమైన క్షీణతను చూపుతోంది. అంతేకాక, ఏప్రిల్ గణాంకాన్ని మునుపటి అంచనా 2.7% నుంచి దిగువకు సవరించారు.
ఇండెక్స్ ఆఫ్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ (IIP) ప్రకారం, విద్యుత్ ఉత్పత్తి 5.8% క్షీణించగా, గనుల ఉత్పత్తి 0.1% తగ్గుదలను ఎదుర్కొంది. ఈ రంగాలలోని బలహీనత పారిశ్రామిక ఉత్పత్తిపై ప్రభావాన్ని చూపుతోంది.
అయితే, తయారీ రంగం మాత్రం కొంత ఉపశమనాన్ని ఇచ్చింది. యంత్రాలు, ప్రాథమిక లోహాలు, నాన్ మెటాలిక్ ఖనిజాలు వంటి ఉపరంగాల్లో వృద్ధితో కలిపి తయారీ రంగం 2.6% వృద్ధిని నమోదు చేసింది. కానీ ఇది గత సంవత్సరం మే నెలలో నమోదైన 5.1% వృద్ధితో పోలిస్తే తక్కువగా ఉంది.
**రంగాల వారీగా విశ్లేషిస్తే:**
- వినియోగ వస్తువుల ఉత్పత్తి బలహీనంగా కొనసాగుతోంది —— ఇది వినియోగ డిమాండ్‌లో మందగమనాన్ని సూచిస్తోంది.
- క్యాపిటల్ గూడ్స్ మరియు మౌలిక సదుపాయాల ఉత్పత్తి మాత్రం కొంత హోరుతెచ్చాయి, అయితే ఇవి మొత్తం పారిశ్రామిక వృద్ధిపై మరింత బలమైన ప్రభావాన్ని చూపలేకపోయాయి.

మేలో IIP సూచీ విలువ 156.6గా ఉండగా, ఇది మే 2024లోని 154.7తో పోలిస్తే స్వల్ప పెరుగుదలే అయినప్పటికీ, వృద్ధి రేటు మందగించింది. ఇది అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు మరియు దేశీయ డిమాండ్ లోపం మధ్య పారిశ్రామిక పునరుద్ధరణ సుస్థిరతపై సందేహాలను కలిగిస్తోంది.
ఈ వృద్ధి మందగమనం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) యొక్క ద్రవ్య విధాన నిర్ణయాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల మధ్య, ఆర్బీఐ వృద్ధిని ఎలా ప్రోత్సహించాలి అన్నదానిపై చర్చలు కీలకంగా మారే అవకాశం ఉంది.

# ఈ నెల 14న భూమిపైకి శుభాంశు శుక్లా




అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా టీమ్ ఈ నెల 14న భూమికి తిరిగి రానున్నారు. శుభాంశు శుక్లా.. దాదాపు రెండు వారాలుగా ఐఎస్ఎస్‌లో ఉన్నారు. ఇప్పటివరకు 230 సూర్యోదయాలు చూసిన శుభాంశు.. 96.5 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించారు. జూన్ 25న ఐఎస్ఎస్‌లో ల్యాండ్ అయిన శుభాంశు ఎన్నో రకాల పరిశోధనలు చేస్తున్నారు. నాసా నుంచి క్లియర్ డైరెక్షన్స్ వెళ్లిన తర్వాత త్వరలోనే భూమికి తిరిగిరానుది శుభాంశు టీమ్. యాక్సియం4 టీమ్ దాదాపు 230 సార్లు భూమిని చుట్టివచ్చింది. వారు ఆరు మిలియన్ మైళ్లు అంటే 96.5 లక్షల కి.మీ కంటే ఎక్కువ ప్రయాణించారు. భూమికి 250 మైళ్ల ఎత్తులో ఉండి.. తీరిక సమయాల్లో ఫొటోలు, వీడియోలు తీస్తూ సరదాగా గడిపింది. భూమిపై ఉన్న తమ సన్నిహితులతో మాట్లాడటంతో పాటు మన గ్రహాన్ని వారి కెమెరాల్లో షూట్ చేశారు. రోజువారీ బిజీ షెడ్యూల్ నుంచి ఇవి కాస్త రిలాక్స్ అయ్యేలా చేస్తాయి అని యాక్సియం స్పేస్ అనౌన్స్ చేసింది. శుభాంశు టీమ్ అనేక ప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో అక్కడినుంచి ముచ్చటించింది. ఐఎస్ఎస్‌లో ఉంటూ ఇస్రో తరఫున ఏడు ప్రయోగాలు నిర్వహించింది శుభాంశు శుక్లా టీమ్. దీర్ఘకాల రోదసి యాత్రల సమయంలో పోషకాహారం, జీవనాధార వ్యవస్థల విషయంలో ముందడుగు వేయడానికి శుభాంశ్ వర్క్ ఉపయోగపడుతుంది. రోదసీలో ఎముకలు, కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై ప్రభావాన్ని అధ్యయనం చేశారు. దీంతో మున్ముందు ఐఎస్ఎస్‌లో వ్యోమగాముల లైఫ్ స్టైల్ మరింత ఈజీ కాబోతుంది. అటు నాసా నిర్వహించే ఐదు ఉమ్మడి అధ్యయనాల్లో శుభాంశు పాల్గొన్నారు. మొత్తం మీద యాక్సియం4 వ్యోమగాములు.. 31 దేశాలకు చెందిన 60 శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించారు. ఐఎస్ఎస్‌లో ఒకే మిషన్‌లో ఇన్ని ప్రయోగాలు చేయడం ఒక రికార్డ్. భారత్ గగన్‌యాన్‌కు సైతం శుభాంశు మిషన్ ఉపయోగపడుతుంది. మధుమేహ నిర్వహణ, మెరుగైన క్యాన్సర్ చికిత్సలు, మానవ ఆరోగ్యం పర్యవేక్షణ పురోగతికి ఈ పరిశోధనలు కీలకంగా మారనున్నాయి. రానున్న కాలంలో కూడా శుభాంశు టీమ్ మరిన్ని ప్రయోగాలు చేస్తారని అధికారికంగా ప్రకటించారు. కాగా గత కొన్ని రోజులుగా శుభాంశు టీమ్ పంపిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# వ్యాధి మూలాన్ని కనిపెట్టిన చాట్ జీపీటీ

ప్రజంట్ టెక్ యుగం నడుస్తోందని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదే టైమ్ లో చాట్ జీపీటీ వినియోగం కూడా ఎక్కువైంది. మీకు ఏదైనా సమస్యకు పరిష్కారం కావాలంటే లేదా సలహా కావాలంటే.. ముందుగా గుర్తుకు వచ్చేది చాట్ జీపీటీనే. ఈ అప్లికేషన్ ద్వారా ప్రజలు సలహా పొంది తమ సమస్యల నుండి బయటపడుతున్న న్యూస్ లు గురించి మనం నిత్యం వింటూనే ఉంటున్నాం. అయితే ఒక వ్యక్తి వ్యాధిని కూడా గుర్తించి ఇప్పుడు మరో సెన్సేషన్ క్రియేట్ చేసింది. గత పదేళ్లుగా ఒక వ్యక్తి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. వైద్యులు కూడా అతని వ్యాధిని నిర్ధారించలేకపోయారు. అయితే చాట్ GPT ఈ వ్యక్తి వ్యాధిని కొన్ని సెకన్లలోనే గుర్తించింది. దీని గురించి ఒక పోస్ట్ సోషల్ మీడియాలో దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు వివిధ రకాలుగా రెస్పాన్స్ అవుతున్నారు. shwetak.ai అనే అకౌంట్ ఉన్న వ్యక్తి చాట్ జీపీటీ 10 సంవత్సరాలకు పైగా పడుతున్న సమస్యను నిమిషాల్లో పరిష్కరించింది. వైద్యులు దానిని కనుగొనలేకపోయారు అనే ట్యాగ్ లైన్ తో ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. ఈ పోస్ట్‌లో, నేను గత 10 సంవత్సరాలుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాను. ఈ సమస్య గురించి నేను చాలా మంది వైద్యులను సంప్రదించాను. అయితే వైద్యులు ఎటువంటి పరిష్కారం ఇవ్వలేదు. కానీ చాట్ GPT ద్వారా తనకు సరైన పరిష్కారం లభించింది. నేను వెన్నెముక MRI, CT స్కాన్, రక్త పరీక్షలు చేయించుకున్నాను. దేశంలోని అనేక ప్రముఖ ఆసుపత్రులలో చికిత్స పొందాను. న్యూరాలజిస్ట్‌తో సహా చాలా మంది నిపుణులను సంప్రదించినప్పటికీ.. తన సమస్యను ఎవరూ సరిగ్గా నిర్ధారించలేదు. నేను ఫంక్షనల్ హెల్త్ టెస్ట్ చేయించుకున్నాను.. దానిలో నాకు హోమోజైగస్ A1298C MTHFR మ్యుటేషన్ ఉందని తేలింది. ఈ సమస్య జనాభాలో 712 శాతం మందిలో మాత్రమే కనిపిస్తుందని డాక్టర్ చెప్పారు. కానీ నేను ఈ ఆరోగ్య సంబంధిత లక్షణాలు, ల్యాబ్ నివేదికను చాట్ GPTలో నమోదు చేసినప్పుడు ఈ మ్యుటేషన్ గురించి తనకు తెలిసింది. ఈ సమస్య MTHFR మ్యుటేషన్‌కు సంబంధించినది. తన శరీరంలో B12 స్థాయిలు సాధారణంగా ఉన్నప్పటికీ.. ఈ మ్యుటేషన్ కారణంగా.. శరీరం B12ని సరిగ్గా ఉపయోగించుకోలేకపోతుంది. అందుకే చాట్ జీపీటీ సప్లిమెంట్లు తీసుకోవాలని తనకు సూచించింది. చివరగా చాట్ GPT ద్వారా తన ఆరోగ్య సమస్యకు పరిష్కారం లభించిందని ఆయన ఇక్కడ రాశారు. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్ల చాట్ GPT గురించి చాలా పరిజ్ఞానం కలిగి ఉండాలని అన్నారు. AI టెక్నాలజీ వైద్యులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆరోగ్యం విషయానికి వస్తే చాట్ GPT సలహాను పూర్తిగా అంగీకరించడం సరికాదని.. ఒకొక్కసారి ఆరోగ్యానికి పెద్ద దెబ్బ అని మరొకరు కామెంట్ చేశారు. చాట్ జీపీటీ సలహా తీసుకోవడం మంచిదే కానీ దానిని గుడ్డిగా నమ్మడం సరికాదని మరొక యూజర్ కామెంట్ చేశారు.



# రింగైనా... కాకపోయినా.. మీక్కూడా ఇలాగే అనిపిస్తుందా?

మొబైల్ ఫోన్ మన జీవితంలో ముఖ్యమైన పార్ట్ గా మారింది. పిల్లల నుంచి పెద్దల వరకూ ఎక్కువగా వాడుతున్నారు. అవసరం లేకపోయినా మొబైల్ ఉపయోగించాలన్న ఇంటెన్షన్ పెరుగుతోంది. కొవిడ్ తర్వాత నుంచి ఇది మరింత ఎక్కువైంది. ముఖ్యంగా యూత్ రోజుకు సగటున 2,500 సార్లు మొబైల్‌ను ట్యాప్ చేస్తున్నారు. అవసరానికి మించి వాడకంతో అనేక సమస్యలు తెచ్చిపెడుతోంది. కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా నోటిఫికేషన్లు.. ఇలాంటి అవసరాల కోసం ఫోన్ పైనే ఎక్కువగా టైమ్ కేటాయిస్తున్నారు. ముఖ్యమైన పనిలో ఉంటూ కూడా మొబైల్ చూడకపోతే ఏదో కోల్పోతున్నామనే ఫీలింగ్ లో ఉంటున్నారు. దీనివల్ల రీసెంట్ టైమ్ లో కొంతమందిలో రింగ్జైటీ అనే సమస్య కనిపిస్తోంది. దీనిని ఫాంటమ్ రింగింగ్ సిండ్రోమ్, ఫాంటమ్ వైబ్రేషన్ సిండ్రోమ్ అని కూడా పిలుస్తున్నారు. ఇది పలు మానసిక సమస్యలకు దారితీస్తోంది. మెసేజ్‌లపై ఎక్కువ ఆధారపడే వారిలో ఈ రకమైన ఆదుర్దా, ఆందోళన కనిపిస్తున్నాయి. ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన సర్వేలో.. 68 శాతం మంది కాలేజీ విద్యార్థులు కనీసం వారానికి ఒకసారైనా ఈ సమస్య బారిన పడుతున్నట్లు తేలింది. ఈ సమస్యతో ఇబ్బంది పడేవారు నిద్రపోతున్న సమయంలోనూ మొబైల్‌ను అందుబాటులో పెట్టుకుంటున్నారు. తరచూ చెక్ చేసుకుంటే కానీ ఉండలేని పరిస్థితి. రోడ్డుపై నడిచి వెళ్తున్నప్పుడు, వాహనం నడుపుతూ కూడా ఫోన్ పై ఓ కన్నేసి ఉంచుతారు. 34.5 శాతం మంది మెడికోలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు మంగళూరులోని కస్తూర్బా వైద్య కళాశాల అధ్యయనంలో తేలింది. తరగతి గదుల్లోనూ వీటిని ఉపయోగిస్తున్నారని, దీనివల్ల వారి చదువులు దెబ్బతింటున్నాయని గుర్తించారు. ఫోన్ రింగ్, వైబ్రేట్ అవుతుందేమోనని పదే పదే చూడడం.. చిన్న శబ్దం వచ్చినా.. మెసేజ్ వచ్చి ఉంటుందేమోనని ఆత్రుతగా చెక్ చేసుకోవడం.. మొబైల్‌కు ఏమైనా అప్‌డేట్స్ వస్తాయేమోనని ఆలోచనతో తరచూ వెతకడం.. అసలు ఏదీ రాకపోతే.. నిరాశకు గురికావడం.. వంటివి ఫోన్ ఎక్కువగా వాడేవారిలో కనిపిస్తోన్న సమస్యలు. ఈ సమస్య వల్ల ఆందోళన, ఒత్తిడికి గురవుతుంటారు. ఏ పనిలో ఉన్నా దానిపై ఏకాగ్రత లోపిస్తుంది. జ్ఞాపక శక్తిపై కూడా ప్రభావం పడుతుంది. ప్రశాంతంగా నిద్రపోలేని పరిస్థితి. మొబైల్‌కు కాల్స్ రాకపోయినా.. ఏదో వెలితిగా భావిస్తుంటారు. ఇటువంటి వారు వ్యక్తిగత సంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వరు. కేవలం డిజిటల్ గానే లింక్ అయ్యేందుకు ఇష్టపడతారు. నిద్రలేమి కారణంగా మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మొబైల్‌ను వినియోగించే సమయాన్ని గణనీయంగా తగ్గించాలి. ముఖ్యంగా అనవసరమైన విషయాలకు ప్రాధాన్యత ఇవ్వకూడదు. వర్క్ లో ఉన్నప్పుడు చేసే పనిపైనే ధ్యాసను లగ్నం చేయాలి. ఫోన్ చూసుకోవడానికి ప్రత్యేకంగా సమయం నిర్దేశించుకోవాలి. యోగా, ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలి. దీని వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. అనవసర నోటిఫికేషన్లను ఆఫ్ చేయడం ఉత్తమం. కలత నిద్ర వల్ల మనసు చికాకుగా ఉంటుంది. అందుకే ఆ టైమ్ ని ఫ్యామిలీ అండ్ ఫ్రెండ్స్ తో టైమ్ స్పెండ్ చేయాలి అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఉదయం లేవగానే కుంకుమ పువ్వు నీళ్లు తాగితే..



కుంకుమ పువ్వు.. ప్రపంచంలో అత్యంత విలువైన సుగంధ ద్రవ్యాలలో ఒకటి. ఇది ఆహారానికి అద్భుతమైన రంగు, రుచిని మాత్రమే కాకుండా.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. కుంకుమ పువ్వును నీటిలో నానబెట్టి, పరగడుపున తాగడం వల్ల మన శరీరానికి అనేక లాభాలు చేకూరుతాయి. పరగడుపున కుంకుమ పువ్వు నీరు తాగడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఇందులో ఉండే క్రోసిన్, సఫ్రానల్ వంటి కాంబినేషన్స్ నేచురల్ యాంటీడిప్రెసెంట్ గా వర్క్ చేస్తాయి. ఇవి మెదడులోని సెరోటోనిన్ స్థాయిలను పెంచి, ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలను తగ్గిస్తాయి. రోజు ప్రారంభంలో ఈ నీటిని తాగడం వల్ల రోజంతా ఉత్సాహంగా, ప్రశాంతంగా ఉంటారు. ఇంకా పరగడుపున ఈ నీటిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను నివారిస్తుంది. కుంకుమ పువ్వులో ఉండే యాంటీఆక్సిడెంట్లు జీర్ణవ్యవస్థలోని మంటను తగ్గించడంలో సహాయపడతాయి. కుంకుమ పువ్వులో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్‌స్‌ను తొలగించి, కణాల డ్యామేజ్‌ను నివారిస్తాయి. ఫలితంగా, జలుబు, దగ్గు వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుంచి శరీరం రక్షించబడుతుంది. కుంకుమ పువ్వు చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. పరగడుపున కుంకుమ పువ్వు నీరు తాగడం వల్ల శరీరం లోపలి నుండి శుద్ధి అవుతుంది. ఇది చర్మంపై ఉండే మచ్చలు, మొటిమలను తగ్గించి, సహజమైన కాంతిని ఇస్తుంది. చర్మాన్ని తేమగా ఉంచి, పొడిబారకుండా చేస్తుంది. ఈ కుంకుమ పువ్వులో ఉండే క్రోసిన్ కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో, వయస్సు పెరగడం వల్ల వచ్చే దృష్టి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా కుంకుమ పువ్వులో శక్తివంతమైన యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో ఉండే మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా, కీళ్లనొప్పులు, శరీర నొప్పులతో బాధపడేవారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. రాత్రి పడుకునే ముందు ఒక గాజు గ్లాసులో గోరువెచ్చని నీరు తీసుకుని, అందులో 23 కుంకుమ పువ్వు రేకులను వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం పరగడుపున ఈ నీటిని తాగాలి. కావాలనుకుంటే, కొద్దిగా తేనె కూడా కలుపుకోవచ్చు.

# రూ. 60 వేలకే ఐఫోన్ 16




జూలై 12 నుంచి దేశ వ్యాప్తంగా గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ సేల్ ను స్టార్ట్ చేసేందుకు ఫ్లిప్ కార్ట్ రెడీ అవుతోంది. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ టీవీలు, హౌస్ హోల్డ్ థింగ్స్, ఎలక్ట్రానిక్స్, ఫిట్ నెస్ గేర్, ఫ్యాషన్ వస్తువులతో సహా బోలెడు ప్రొడక్ట్స్ ను అందుబాటులోకి తీసుకురాబోతోంది. వినియోగదారులకు అద్భుతమైన డీల్స్, తగ్గింపుల ధరలలో అందించబోతోంది. అందులో భాగంగానే ఐఫోన్ 17 సిరీస్ లాంచ్‌కు ముందు.. ఐఫోన్ 16 మీద బెస్ట్ డీల్స్ అందించబోతోంది. ఐఫోన్ 16 నిజానికి సెప్టెంబర్ 2024లో రూ. 79,999 బేస్ ధరతో స్టార్ట్ చేశారు. ఈ స్మార్ట్ ఫోన్ త్వరలో కేవలం రూ. 59,999 ధరకే అందుబాటులోకి వస్తుంది. రూ. 20,000 కనీస ధర తగ్గింపు ధర అందిస్తోంది. ఐఫోన్ 16 మూడు స్టోరేజ్ వేరియంట్లలో అందించబడుతుంది. అందులో ఒకటి 128GB, రెండోది 256GB, మూడోది 512GB. ప్రైమ్ సభ్యులకు ప్రత్యేకమైన అమెజాన్ ఈవెంట్ నిర్వహించనుంది. ఆ తర్వాత ఫ్లిప్ కార్ట్ సేల్ అందరు వినియోగదారులకు తెరిచి ఉంటుంది. అయితే, ఫ్లిప్ కార్ట్ ప్లస్ సబ్ స్క్రైబర్ లు జూలై 11న ఉదయం 12 గంటలకు ప్రారంభ యాక్సెస్ ను పొందుతారు. ఐఫోన్ 16 6.1అంగుళాల సూపర్ రెటినా XDR OLED స్క్రీన్ తో వస్తుంది. ఇది 2556×1179 పిక్సెల్స్ రిజల్యూషన్ ను అందిస్తుంది. ఇది ప్రామాణిక 60Hz రిఫ్రెష్ రేట్ ను కలిగి ఉంటుంది. హుడ్ కింద ఆపిల్ తాజా A18 చిప్ సెట్ ఉంటుంది. ఇది 6కోర్ CPU, 5కోర్ GPU, ఆపిల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాలకు అనుగుణంగా 16కోర్ న్యూరల్ ఇంజిన్ ను ప్యాక్ చేస్తుంది. ఈ ఫోన్ 8 GB RAMని కలిగి ఉంటుంది. మూడు స్టోరేజ్ కాన్ఫిగరేషన్‌లను అందిస్తుంది 128GB, 256GB, 512GB. ఐఫోన్ 16 వెనుక భాగంలో డ్యూయల్‌కెమెరా సెటప్‌ను కలిగి ఉంది. ఇది f/1.6 ఎపర్చరు, సెన్సార్ షిఫ్ట్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్‌తో కూడిన 48MP ప్రైమరీ లెన్స్ ను కలిగి ఉంది. దానితో పాటు 12MP అల్ట్రా వైడ్ లెన్స్ కూడా ఉంది. కెమెరాలు ఇప్పుడు నిలువుగా అమర్చబడ్డాయి. ఇది స్పేషియల్ వీడియో రికార్డింగ్ కు చాలా బావుంటుంది. ముందు భాగంలో, f/1.9 ఎపర్చరుతో కూడిన 12MP ట్రూ డెప్త్ సెల్ఫీ కెమెరా పదునైన పోర్ట్రెయిట్స్, స్మూత్ వీడియో కాల్స్ అను అనుమతిస్తుంది. కొత్త మార్పులతో కూడిన యాక్షన్ బటన్ ఉంటుంది. గతంలో ప్రో వేరియంట్ లకు పరిమితం చేయబడింది. పూర్తిగా కొత్త కెమెరా కంట్రోల్ బటన్, ఫోటో, వీడియో సెట్టింగ్ లకు సులభంగా యాక్సెస్ ను అందిస్తుంది. కనెక్టివిటీ కోసం, ఫోన్ 5Gకి సపోర్టు చేస్తుంది. ఇంకా వీటితో పాటు ఈ సేల్ లో మరెన్నో టాప్ బ్రాండ్ గాడ్జెట్స్ కూడా అవైలబుల్ గా ఉన్నాయి.

# టీమిండియాకు షాకిచ్చిన ఆర్చర్




లార్డ్స్ టెస్టులో ఇంగ్లండ్ కథ ముగించి ఫస్ట్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన టీమిండియాకు షాక్ తగిలింది. క్రిస్ వోక్స్ వేసిన ఇన్నింగ్స్ మొదటి ఓవర్లో మూడు ఫోర్లతో దూకుడు కొనసాగించిన యశస్వీ జైస్వాల్ ఔటయ్యాడు. నాలుగేళ్ల తర్వాత టీమ్ లోకి వచ్చిన జోఫ్రా ఆర్చర్ (11) తన ఫస్ట్ ఓవర్లోనే డేంజరస్ యశస్వీని ఔట్ చేశాడు. లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేసిన ఆర్చర్.. మూడో బంతికి ఓపెనర్ ను డిఫెన్స్ కు రెడీ చేశాడు. కానీ, బంతి ఎడ్జ్ తీసుకోగా స్లిప్‌లో ఉన్న హ్యారీ బ్రూక్ చాలా తెలివిగా అందుకున్నాడు. అంతే.. ఆర్చర్ తన ఓన్ స్టైల్ లో సంబరాలు చేసుకున్నాడు. ప్రస్తుతం కేఎల్ రాహుల్ తో పాటు కరుణ్ నాయర్ ఆడుతున్నాడు. రెండు ఓవర్లకు టీమిండియా స్కోర్.. 16/1. ఇంకా గిల్ టీమ్ 371 పరుగులు వెనకబడి ఉంది. లార్డ్స్ టెస్టులో భారత పేసర్ల విజృంభణతో ఇంగ్లండ్ రెండో సెషన్‌లోనే ఆలౌటయ్యింది. ఓవర్ నైట్ స్కోర్ 251/4తో తో రెండో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ చూస్తుండగానే మూడు ప్రధాన వికెట్లు కోల్పోయింది. జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లండ్ బ్యాటింగ్ యూనిట్ ను తారుమారు చేశాడు. ఫస్ట్ సెషన్ లో మూడు వికెట్లతో ఆతిథ్య జట్టును దెబ్బతీసిన స్పీడ్‌స్టర్.. లంచ్ తర్వాత ఆర్చర్‌ను బౌల్డ్ చేసి ఐదో వికెట్ సాధించాడు. ఒకదశలో 271కే ఏడు వికెట్లు పడినా.. బ్రాండన్ కార్సే 56 రన్స్, వికెట్ కీపర్ జేమీ స్మిత్ 51 రన్స్ తో అసమాన పోరాటంతో స్టోక్స్ సేన కోలుకుంది. వీళ్లిద్దరూ ఎనిమిదో వికెట్‌కు 84 పరుగుల కీలక భాగస్వామ్యంతో భారీ స్కోర్ అందించారు. అర్ధ శతకం తర్వాత జోరు పెంచిన కార్సే.. సిరాజ్ సంధించిన స్లో బాల్‌కు బౌల్డ్ కావడంతో 387 పరుగులకే ఇంగ్లండ్ కుప్పకూలింది. మరి నెక్స్ట్ తమ టీమ్ ని ఎలా ముందుకు తీసుకెళ్తారనేది చూడాలి.





# ఆసియా కప్ 2025 పై బీసీసీఐ, శ్రీలంక బోర్డు నిర్ణయం?

బంగ్లాదేశ్ తో భారత్ వన్డే, టీ20 సిరీస్‌లను బీసీసీఐ వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఇంటర్నేషనల్ క్రికెట్ షెడ్యూల్ కఠినంగా ఉండటంతోనే వాయిదా వేసినట్లు తెలిపింది. కానీ, బంగ్లాలో రాజకీయ అనిశ్చితి కారణంగా ప్లేయర్స్ సేఫ్టీ కోసమే ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా ఆసియా కప్ 2025 పైనా అనుమానాలు వస్తున్నాయి. ఈనెల చివరి వారంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ టీమ్ మీటింగ్ జరగనుంది. ఇందుకు వేదిక బంగ్లాదేశ్ రాజధాని ఢాకా. ఇప్పుడు ఇదే మెయిన్ సమస్యగా మారింది. ఇక్కడ జరగబోయే ఏసీసీ మీటింగ్ కు తాము హాజరుకావడం లేదని ఇప్పటికే భారత్, శ్రీలంక దేశాలు సమాచారం ఇచ్చాయని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, షెడ్యూల్ ప్రకారం ఏసీసీ మీటింగ్ మాత్రం జరుగుతుందని పాక్ క్రికెట్ బోర్డు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఇంకా రెండు వారాల సమయం ఉంది. అన్ని సభ్య దేశాలు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఎవరైనా ఢాకాకు రాకూడదని భావిస్తే.. వారు ఆన్‌లైన్ వేదికగా పాల్గొనే అవకాశం ఉంది. మీటింగ్ మాత్రం తప్పకుండా ఢాకాలోనే జరుగుతుంది. జులై 20 24 మధ్య బంగ్లా పాక్ జట్ల మధ్య మూడు టీ20ల సిరీస్ జరగనుంది. కాబట్టి, ఏసీసీ మీటింగ్ కూడా ఇక్కడ నిర్వహించనుండటం న్యాయం అనే భావనతో ఉన్నామని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు ఒక్క సమావేశం కూడా ఢాకాలో జరగలేదు అని పాక్ బోర్డు ప్రతినిధి పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్లో ఆసియా కప్ జరగాలి. ఈ టోర్నీ నిర్వహించే హక్కులు భారత్‌వే. అయితే, టోర్నీని వేరే చోటుకు మార్చాలని ఏసీసీని బీసీసీఐ అడిగే అవకాశం ఉందని తెలుస్తుంది. భారత్ లోకి పాకిస్థాన్ జట్టుకు అనుమతి ఇవ్వడం కష్టమే. గత ఛాంపియన్ ట్రోఫీ నుంచి ఒప్పందం అమలవుతోంది. అప్పుడు కూడా పాక్ అతిథ్యంలో టోర్నీ జరిగినప్పటికీ.. భారత్ ఆడే మ్యాచులను దుబాయ్ లో నిర్వహించిన సంగతి తెలిసిందే. మరోవైపు అసలు టోర్నీని నిర్వహించేందుకు సిద్ధమేనా? అని బీసీసీఐని ఏసీసీ అడిగినట్లూ వార్తలు వస్తున్నాయి. టోర్నీ నుంచి తాము వైదొలగడం లేదని ఇప్పటికే బీసీసీఐ స్పష్టత ఇచ్చింది. మరి ముమ్ముందు ప్లేయర్స్ సేఫ్టీ కోసం బీసీసీఐ ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది తెలియాలి. అయితే ఈ విషయంలో బీసీసీఐ ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే.

# 'నాకో ప్రాబ్లెమ్ ఉంది' నీరజ్ చోప్రా కామెంట్స్




ఇండియన్ జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. పారిస్ డైమండ్ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలిచిన చోప్రా.. ఇండియాలో తన పేరుతో నిర్వహించిన ఎన్‌సీ క్లాసిక్ ఫస్ట్ సీజన్ లో విన్నర్‌గా మారారు. ప్రస్తుతం యూరప్ లో శిక్షణకు సిద్ధమవుతున్న వరల్డ్ బెస్ట్ జావెలిన్ త్రోయర్ తన వ్యక్తిగత జీవితం గురించి ఒక ఇంట్రెస్టింగ్ విషయాన్ని పంచుకున్నాడు. తన ఆటలో ఓ సమస్య ఉందని.. అదేంటో ఈమధ్యే తెలుసుకున్నానని చెప్పాడు చోప్రా. నా గేమ్ పరంగా ఒక సమస్య ఉంది. ఈ ప్రాబ్లమ్ ఏంటనేది ఈమధ్యే తెలుసుకున్నా. అదేంటంటే.. ఈటెన్ బలంగా విసిరేసిన తర్వాత నేను తరచూ ఎడమ పక్కకు పడిపోతున్నా. అయితే.. ట్రైనింగ్ సమయంలో నేను అలా పడిపోవడం లేదు. కానీ, పోటీలోకి దిగాక మాత్రం ఈటెను శక్తికొద్దీ దూరం విసిరిన తర్వాత నాకు తెలియకుండానే ఎడమ వైపు కూలబడుతున్నా. దీనికి కారణం నేను ఎక్కువ శక్తిని ఉపయోగించడమే కారణమని కోచ్ చెప్పాడు. అందుకే ఈ సమస్య మళ్లీ తలెత్తకుండా చూసుకోవడంపై దృష్టి సారించాను అని చోప్రా అన్నారు. ఈమధ్యే దోహా డైమండ్ లీగ్‌లో తొలిసారి 90 మీటర్ల మార్క్ అందుకున్న చోప్రా అసాధ్యమన్నది లేదని చాటాడు. ఇదే అంశంపై స్పందించిన బడిసె వీరుడు ఏం అన్నాడంటే.. నా కెరీర్లో మొదటిసారి 90 మీటర్ల దూరం విసిరాను. అందుకు చాలా సంతోషంగా ఉంది. కానీ, ప్రతిసారి తొంభై మీటర్ల మార్క్ అందుకోవడంపై ఫోకస్ పెడుతున్నా. అయితే... నేను నిలకడగా 8889 మీటర్ల దూరం చేరుకుంటున్నా. నా ప్రదర్శన పట్ల కోచ్ సంతృప్తిగా ఉన్నానని చెప్పాడు. నేను మరింత నిలకడగా రాణించాలని అనుకుంటున్నా. నా తదుపరి లక్ష్యం వరల్డ్ ఛాంపియన్‌షిప్స్. అక్కడ కచ్చితగా పతకం గెలవాలి. సో.. ఆ టోర్నీకి రెడీ అవ్వాలంటే ఏ ఈవెంట్ పనికొస్తుందో కోచ్‌తో మాట్లాడాక తేల్చుకుంటాను అని నీరజ్ అన్నారు. ఇక టోక్యో వేదికగా సెప్టెంబర్‌లో వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ ప్రారంభం కానుంది. 13 నుంచి 21 తేదీ వరకూ జరగబోయే ఈ మెగా టోర్నీ కోసం నీరజ్ చెక్ రిపబ్లిక్‌లో 57 రోజులు శిక్షణ తీసుకోనున్నాడు. అంతేకాకుండా ప్రజంట్ తన గేమ్ పరంగా తీసుకునే జాగ్రత్తలు గురించి కూడా చోప్రా షేర్ చేసుకున్నారు.





# 'మళ్లీ ఛాన్స్ వస్తే..' ముల్డర్‌తో లారా?

ఇండియాలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అంటే ఇష్టమైన వారు చాలామందే ఉంటారు. అందులోనూ తమ అభిమాన క్రికెటర్ల మ్యాచ్ లను అస్సలు మిస్ కాకుండా చూస్తుంటారు. అయితే ఈ ప్లేయర్స్ కి సాధారణ మ్యాచ్ లతో పాటుగా టెస్ట్ మ్యాచులు కూడా ఇంపార్టెంట్. అలా టెస్టుల్లో అరుదుగా వచ్చే ఛాన్స్‌ను దక్షిణాఫ్రికా ఆటగాడు వ్యాన్ ముల్డర్ వదిలేయడంపై క్రికెట్ ప్రపంచం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. జింబాబ్వేపై 367 పరుగులతో నాటౌట్‌గా ఉన్న అతడు తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నాడు. సౌతాఫ్రికా జట్టుకు స్టాండ్ ఇన్ కెప్టెన్‌గా అతడే వ్యవహరిస్తుండటం హైలెట్ గా నిలిచింది. ఈ క్రమంలో ముల్డర్ రెస్పాన్డ్ అవుతూ.. దీంతో 400 పరుగులు చేసే ఛాన్స్‌ను కావాలనే వదిలేసుకున్నాడు. బ్రియాన్ లారాపై గౌరవంతోనే తాను రికార్డును వదిలేసినట్లు ముల్డర్ చెప్పిన సంగతి తెలిసిందే. టెస్టుల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు లారా పేరిటే ఉంది. మరి ఈ విషయం తెలిసిన క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారా దీనిపై స్పందించాడు. లారాతో జరిగిన డిస్కషన్ ను ముల్డర్ బయటపెట్టాడు. రికార్డులు ఉండేదే బ్రేక్ చేసేందుకని లారా చెప్పారు. ఆయన ఘనతను మరొకరు అధిగమించాలని కోరుకున్నారు. ఒకవేళ మరోసారి ఛాన్స్ వస్తే మాత్రం నన్ను వదులుకోవద్దని సూచించారు. వీలైతే అంతకంటే ఎక్కువే పరుగులు చేయమన్నారు. జింబాబ్వే మ్యాచ్ తర్వాత లారాతో మాట్లాడా. సొంతంగా కష్టపడి లెగసీని సృష్టించుకున్నానని, రికార్డులను ఎవరో ఒకరు బ్రేక్ చేస్తే తనకెంతో సంతోషంగా ఉంటుందని చెప్పారు. కానీ, ఇప్పటికీ నేను సరైన నిర్ణయమే తీసుకున్నానని భావిస్తున్నా. ఆట గౌరవాన్ని అందరూ కాపాడాలి. భారీ స్కోర్లు దిగ్గజాల పేరిటే ఉంచుదాం అని ముల్డర్ తెలిపారు. ముల్డర్ నిర్ణయాన్ని విండీస్ స్టార్ క్రిస్ గేల్ తప్పుబట్టాడు. తనకు అవకాశం వస్తే అస్సలు వదులుకోనని.. దిగ్గజ ఆటగాడిగా మారాలంటే ఇలాంటివి సాధించాలని కామెంట్ చేశారు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ స్పందిస్తూ.. సారథిగా అతడు ఈ నిర్ణయం తీసుకున్నాడేమో మరి. లారా కోసం రికార్డును ఉంచినట్లు చెప్పాడు. మళ్లీ ఇలాంటి ఛాన్స్ అతడికి రావడం కష్టమే అని తెలిపాడు. ప్రజంట్ ఈ మాటలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# సక్సెస్ సీక్రెట్ చెప్పిన నితీష్ రెడ్డి




లార్డ్స్ టెస్ట్‌లో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి బౌలింగ్ లో అదరగొట్టాడు. కెరీర్‌లో ఇప్పటివరకు ఎక్కువగా బ్యాటింగ్‌లో సత్తా చాటుతూ వచ్చిన నితీష్.. ఈసారి బౌలింగ్‌లో దుమ్మురేపాడు. బ్రేక్‌త్రూల కోసం టీమిండియా ఎదురు చూస్తున్న టైమ్ లో ఒకే ఓవర్‌లో ఇద్దరు ఇంగ్లండ్ బ్యాటర్లను వెనక్కి పంపించాడు నితీష్ రెడ్డి. ఓపెనర్లు బెన్ డకెట్, జాక్ క్రాలేకు పెవిలియన్ దారి చూపించాడు. ఆ తర్వాత కూడా అతడు అదే రీతిలో బౌలింగ్ వేస్తూ పోయాడు. పిచ్ నుంచి స్వింగ్ రాబడుతూ ప్రత్యర్థి బ్యాటర్లను వణికించాడు. సెంచరీకి చేరువలో ఉన్న జో రూట్‌ను కూడా దాదాపుగా ఔట్ చేశాడు నితీష్. ఇలా ఊహించని రీతిలో సత్తా చాటిన నితీష్.. తన సక్సెస్ సీక్రెట్ ఏంటో బయటపెట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి ప్యాట్ కమిన్స్‌తో పాటు టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ వల్లే తాను ఇంత ఎఫెక్టివ్ గా బౌలింగ్ చేయగలిగానని నితీష్ తెలిపాడు. ఐపీఎల్2025 సమయంలో కమిన్స్ నుంచి కొన్ని బౌలింగ్ టిప్స్ తెలుసుకున్నానని పేర్కొన్నాడు. ఇంగ్లండ్ కండీషన్స్, ఇక్కడ బౌలింగ్ చేయాల్సిన విధానం గురించి అతడి నుంచి విలువైన సలహాలు, సూచనలు తీసుకున్నానని చెప్పుకొచ్చాడు. బౌలింగ్ కోచ్ మోర్కెల్ టిప్స్ కూడా చాలా పనికొచ్చాయని పేర్కొన్నాడు నితీష్. 'బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ తర్వాత నా బౌలింగ్‌పై మరింత ఫోకస్ చేశా. ఇంకా క్వాలిటీగా బౌలింగ్ చేయాలని అనుకున్నా. ఇందులో భాగంగానే నిలకడగా బంతులు వేయడం మీద దృష్టి పెట్టా. ఐపీఎల్ సమయంలో కమిన్స్ నుంచి పదే పదే టిప్స్ అడుగుతూ పలు కీలక విషయాలు తెలుసుకున్నా. ఇంగ్లండ్ పిచ్‌లు, వాతావరణ పరిస్థితులకు తగ్గట్లు ఆటను మార్చుకోవడం ఎలాగో అర్థం చేసుకున్నా. అది బాగా పనికొచ్చింది. దీనికి తోడు మోర్నీ మోర్కెల్ ఇచ్చిన సూచనలు కూడా భలేగా పనిచేశాయి. అతడితో వర్క్ చేస్తున్నప్పటి నుంచి బౌలింగ్‌లో చాలా ప్రోగ్రెస్ కనిపించింది' అని నితీష్ చెప్పుకొచ్చాడు. ఇక రీసెంట్ గా నితీష్ రెడ్డి చేసిన బౌలింగ్ పై సర్వత్రా మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. అంతేకాకుండా నితీష్ టైమింగ్ ను కూడా క్రికెట్ లవర్స్ మెచ్చుకుంటున్నారు.



# డెకాయిట్ లో ఇద్దరూ హీరోలే: అడివి శేష్

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టోరీ సెలెక్షన్ లో క్యారెక్టర్ సెలెక్షన్ లో యూనిక్ గా ఆలోచించే అతితక్కువ మంది యాక్టర్స్ లో అడివి శేష్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. క్షణం, గూఢచారి, మేజర్ లాంటి సినిమాలతో మంచి హిట్స్ అందుకున్న శేష్.. కేవలం నటుడిగానే కాదు, రైటర్ గా కూడా తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకున్నాడు. ఇప్పుడు అతను యాక్ట్ చేసిన డెకాయిట్ అనే సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్టుగా రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీ భాషల్లోనూ రూపొందుతున్న ఈ సినిమాకు షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో క్షణం, గూఢచారి సినిమాల్లో సినిమాటోగ్రాఫర్‌గా పని చేసిన షానియల్.. ఈ సినిమాతో దర్శకుడిగా మారాడు. శేష్ కు జోడీగా మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తోంది. లేటెస్ట్ గా ఇచ్చిన ఇంటర్వ్యూలో అడవి శేష్ మాట్లాడుతూ, డెకాయిట్ అనే సినిమా రెండు మెయిన్ లీడ్స్ చుట్టూ తిరుగుతుంది. ఇందులో నేను మాత్రమే కాకుండా మృణాల్ క్యారెక్టర్ కూడా కథకు అంతే కీలకం. ఇది ప్రేమ కథే అయినా, రెగ్యులర్ ప్రేమ కథ కాదు. ఇందులో భావోద్వేగాలకు ఎక్కువ స్కోప్ ఉంటుంది. అందుకే ఇద్దరి పాత్రలు కూడా బలంగా ఉండాలి. ఈ కథలో నేను ఒక్కడినే లీడ్ అనే ఫీలింగ్ నాకు ఎప్పుడూ లేదు. కథ బలంగా ఉండాలంటే ఈగోని పక్కన పెట్టాలి అన్నారు. అలాగే మృణాల్ గురించి కూడా శేష్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. మేమిద్దరం ఇండస్ట్రీకి ఔట్‌సైడర్స్. పైగా స్క్రిప్ట్ కోసం ఎంత కష్టమైనా చేయగలమనే ఆత్మవిశ్వాసం మమ్మల్ని కలిపింది. ఆమె క్యారెక్టర్ ను రాసిన రైటర్‌గా కూడా నేను చెప్పగలగుతున్నాను, ఈ స్టోరీకి ఆమె కీలకం. మేమిద్దరం కలిసి పనిచేస్తున్నప్పుడు ఓ సహజమైన అనుబంధం కనిపిస్తుంది. అందుకే డెకాయిట్ ఇద్దరి హీరోల సినిమా అనిపిస్తోంది అన్నారు. ఇటీవల సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, మేకింగ్ స్టిల్స్ చూసినవారు సినిమాలో శేష్ యాక్షన్, మృణాల్ ఎమోషనల్ స్ట్రాంగ్ గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. డెకాయిట్ గెటప్‌లో శేష్ స్టైల్, మృణాల్ గెటప్‌కి వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ చూసిన తరువాత వీరి కాంబినేషన్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమా కథ, టేకింగ్, పాత్రల ప్రాధాన్యం అన్నిటినీ దృష్టిలో పెట్టుకుంటే..డెకాయిట్ సినిమా ఒక మల్టీలెవల్డ్ ఎమోషనల్ యాక్షన్ లవ్ స్టోరీగా ఉండబోతుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. ఇక ఈ సినిమా అటు అడివి శేష్ కెరీర్ తో పాటు ఇటు మృణాల్ కెరీర్ లో కూడా మంచి టర్నింగ్ పాయింట్ కాబోతుంది.




# ఫైనల్ గా రూ.100 కోట్ల కుబేర

ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల డైరెక్షన్ లో వచ్చిన పాన్ ఇండియా మూవీ కుబేర. శేఖర్ కమ్ముల మార్క్ కనిపించడంతో పాటు, పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ మూవీగా కుబేర ఉండటంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వసూళ్లు నమోదు అయ్యాయి. అంతేకాకుండా ఈ సినిమాలో ధనుష్ కు మరింత క్రేజ్ కూడా దక్కింది. చాలా తక్కువ టైమ్ లోనే రూ.100 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన కుబేర సినిమాకు కోలీవుడ్ లో మాత్రం ఆశించిన స్థాయిలో పాజిటివ్ రెస్పాన్స్ దక్కలేదు. వసూళ్ల విషయంలోనూ అక్కడ నిరాశే మిగిలింది. తెలుగు ప్రేక్షకులు ఎక్కువ మంది థియేట్రికల్ రిలీజ్ అయిన సమయంలో కుబేరను చూశారు. కానీ తమిళ్ ఆడియన్స్‌లో ఎక్కువ శాతం మంది కుబేర ను ఓటీటీలో చూడటం కోసం వెయిట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కుబేర సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ కోసం ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు గుడ్ న్యూస్. అమెజాన్ ప్రైమ్ ఈ సినిమాను భారీ మొత్తానికి కొనుగోలు చేసిన విషయం తెల్సిందే. జూన్ 20న థియేటర్‌ల ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన కుబేర సినిమాను అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. థియేట్రికల్ రిలీజ్ అయిన నాలుగు వారాల తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్‌కు డీల్ సెట్ అయ్యింది. రెండు వారాల పాటు తెలుగు రాష్ట్రాల్లో ఒక మోస్తరు వసూళ్లు సాధించింది. మూడో వారంలో పెద్దగా కలెక్షన్లు నమోదు కావడం లేదు. దాంతో నాల్గవ వారంలో కుబేర సినిమాను అమెజాన్ ప్రైమ్ స్ట్రీమింగ్ చేయడానికి రెడీ అయింది. తాజాగా అమెజాన్ ప్రైమ్ నుంచి కుబేర సినిమా స్ట్రీమింగ్ విషయమై అఫిషియల్ అనౌన్స్ మెంట్ వచ్చింది. జులై 18వ తేదీన కుబేర సినిమాను స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్‌ను రిలీజ్ చేయడం జరిగింది. సాధారణంగా పెద్ద హీరోల సినిమాలను స్ట్రీమింగ్‌కు ఒకటి రెండు రోజుల ముందు చెప్తారు. కానీ ఈ సినిమాకు మాత్రం వారం ముందే అఫిషియల్ అనౌన్స్ మెంట్ చేయడంతో అందరి దృష్టిని ఆకర్షించారు. కుబేర సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.150 కోట్ల వసూళ్లను రాబట్టింది. అందుకే కుబేర సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది కోరుకుంటున్నారు. థియేటర్‌లో చూసిన వారు, చూడని వారు కూడా కుబేర ను అమెజాన్ ప్రైమ్‌లో జులై 18న చూసేందుకు ఎదురు చూస్తున్నారు. ధనుష్‌ను ఈ సినిమాలో బిచ్చగాడి పాత్రలో చూపించాడు. ఒక పెద్ద ఆర్థిక నేరంకు పాల్పడేందుకు గాను బిచ్చగాళ్లను పావులుగా వినియోగించుకుంటారు. ఈ సినిమాలో నాగార్జున డిఫరెంట్ రోల్ లో కనిపించాడు. కాస్త నెగటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ కావడంతో నాగార్జున యాక్టింగ్ అట్రాక్టివ్ గా ఉంది. ఈ మధ్య కాలంలో ధనుష్ చేస్తున్న సినిమాలు దేనికి అదే అన్నట్లుగా ఉంటున్నాయి. ఈ సినిమా కూడా చాలా వైవిధ్యభరితంగా ఉంది. రష్మిక మందన్న ఈ సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాలో స్కిన్ షో కు ఛాన్స్ లేదు, రొమాంటిక్ సాంగ్స్‌కు అవకాశం లేదు. అయినా కూడా ఈ సినిమాతో రష్మిక మందన్న కి మంచి పేరు దక్కింది. ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన తర్వాత మరింతగా ఆడియన్స్ లో చర్చ జరిగే అవకాశాలు ఉన్నాయి.

# డార్లింగ్ మర్యాదలపై సంజయ్ దత్ కామెంట్స్






పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ఇపుడు నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో డైరెక్టర్ మారుతీతో చేస్తున్న ది రాజా సాబ్ కూడా ఒకటి. రీసెంట్ గా వచ్చిన ట్రైలర్ మరిన్ని అంచనాలు సెట్ చేసుకోగా ఇప్పుడు ఫైనల్ స్టేజ్ లో షూటింగ్ కంటిన్యూ అవుతుంది. అయితే ప్రభాస్ సినిమాలు అంటే అందులో నటిస్తున్న యాక్టర్స్ ముక్త కంఠంతో ఒకటే మాట చెప్తారు. అదే ప్రభాస్ ఇచ్చే రెస్పెక్ట్ అండ్ ఫుడ్ గురించి. ముఖ్యంగా ప్రభాస్ మంచి భోజన ప్రియుడు అని అందరికీ తెలిసిందే. తన ప్రేమ అంతా కడుపు నిండా ఫుడ్ పెట్టడంలోనే చూపిస్తాడేమో అనే రేంజ్ లో తన హీరోయిన్స్, దర్శకులు యాక్టర్స్ కి చూపిస్తాడు. మరి లేటెస్ట్ గా ఈ లిస్ట్ లో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కూడా చేరారు. సంజయ్ దత్ ది రాజా సాబ్ లో కూడా నటిస్తుండగా రాజా సాబ్ చేస్తున్నప్పుడు అంతా నేను చాలా తింటూనే ఉన్నాను అది ప్రభాస్ వల్లే అంటూ రీసెంట్ మీడియా ఇంటరాక్షన్ లో చెప్పుకొచ్చారు. దీనితో మరోసారి డార్లింగ్ ఇచ్చే ఆథిత్యం కోసం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రభాస్ తనతో పాటు వర్క్ చేసే కో స్టార్స్ కి ఫుడ్ ను తినిపించడంలో ఎక్కడా తగ్గడు. ఈ విషయాన్ని ఆయన యాక్ట్ చేసే ప్రతి సినిమాలో హీరోయిన్స్, మిగతా ఆర్టిస్టులు కూడా చెబుతూనే ఉంటారు. ఇక ఆయన యాక్ట్ చేసే సినిమాల విషయానికి వస్తే.. రాజా సాబ్ మంచి అంచనాలతో క్రియేట్ అయ్యింది. దీంతో పాటు స్పిరిట్, కల్కి 2, సలార్ 2 పై కూడా భారీ బజ్ ఉంది.

# శ్రీ విష్ణు సామజవరగమనా కాంబో రిపీట్..



టాలీవుడ్ కింగ్ ఆఫ్ ఎంటర్ టైన్ మెంట్ గా తనకంటూ స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్న హీరో శ్రీ విష్ణు. ఆయన నటించే సినిమాలకు కూడా ఆడియన్స్ లో ఓ స్పెషల్ ఫాలోయింగ్ ఉంటుంది. కామెడీని తనదైన స్టైల్ లో పండించి ప్రేక్షకులను థియేటర్లకు తీసుకువస్తున్నాడు ఈ యంగ్ హీరో. ఇక రీసెంట్‌గా ఆయన సింగిల్ సినిమాతో మరోసారి సక్సెస్ అందుకున్నాడు. అయితే, ఇప్పుడు ఆయన నెక్స్ట్ ప్రాజెక్ట్ కి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ సినీ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. శ్రీ విష్ణు కెరీర్‌లో సూపర్ సక్సెస్ మూవీగా నిలిచిన సామజవరగమనాతో ఆయన ఫాలోయింగ్ రెట్టింపు అయింది. ఇక ఈ సినిమాను దర్శకుడు రామ్ అబ్బరాజు డైరెక్ట్ చేశారు. ఇప్పుడు ఈ కాంబోలో మరో సినిమా రాబోతున్నట్లు తెలుస్తోంది. రీసెంట్ గా రామ్ అబ్బరాజు ఓ కథ వినిపించగా దానికి శ్రీవిష్ణు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. దీంతో మరోసారి బాక్సాఫీస్ దగ్గర సామజవరగమనా కాంబో రిపీట్ అవుతుండటంతో ఈ సినిమా ఎలా ఉండబోతుందా అనే ఇంట్రెస్ట్ ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఇక ఈ సినిమా కోసం ఇంట్రెస్టింగ్ కాస్టింగ్ ను కూడా సెలెక్ట్ చేసే ప్రాసెస్ లో ఉంటున్నారట. ప్రజంట్ శ్రీ విష్ణు బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్ హిట్స్ ను అందుకుంటున్నారు.




# విశ్వంభర డేట్ పై ఎగ్జైట్ మెంట్?

టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన మోస్ట్ అవైటెడ్ సినిమానే విశ్వంభర. డైరెక్టర్ వశిష్ఠ ప్లాన్ చేస్తున్న ఈ భారీ ఫాంటసీ వండర్ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పటికే విడుదల కావాల్సిన ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్ పట్ల ఉత్కంఠ నెలకొంది. ఎప్పుడో జనవరిలో రావాల్సిన సినిమా ఇంకా రాలేదు. కానీ ప్రస్తుతం సెప్టెంబర్ 18 డేట్ లో విశ్వంభర ఆగమనం ఉంటుంది అని స్ట్రాంగ్ బజ్ మొదలైంది. ఇదే కాకుండా సేఫ్ సైడ్ గా సెప్టెంబర్ 25ని కూడా మేకర్స్ చూస్తున్నారట. ఇది నిజం అయితే అక్కడ చిరు తమ్ముడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజి ఉంది. దానికే ఎఫెక్ట్ పడుతుంది అని చెప్పడంలో ఎలాంటి డౌట్ లేదు. సో విశ్వంభర రిలీజ్ డేట్ పై మాత్రం మెగా అభిమానుల్లోనే ఒకింత ఎక్కువ ఉత్కంఠ నెలకొంది అని చెప్పవచ్చు. ఇక ఈ సినిమా కంప్లీట్ మెగా సాలిడ్ ప్రాజెక్ట్ గా రావడంతో ఆడియన్స్ చాలా ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. ఈ మూవీలో భారీ కాస్టింగ్ ఉండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. మరి ఈ సినిమాతో మెగాస్టార్ ఎలాంటి హిట్ ను అందుకుంటారో చూడాలి.